


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరి

శనివారం 14, మార్చి 2026 | 16 పేజీలు






## నేడు కొండగట్టుకు

# బండి...

2లో

## అంజన్న ఆశీర్వాద యాత్ర

10 వేల మందితో అంజన్నకు మొక్కు చెల్లించుకునేందుకు మహా పాదయాత్ర.. కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి కొండగట్టుకు

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌తో పాల్గొననున్న ముఖ్య నాయకులు ఆశీర్వాద యాత్ర సక్సెస్ కు ఏర్పాట్లు పూర్తి

మల్యాల (జగిత్యాల జిల్లా) ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఏకంగా నేడు 10 వేల మందితో కరీంనగర్ మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమయ్యే పాదయాత్ర తో కొండగట్టు చేరుకొని ఆలయంలో శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు ముందు కట్టిన ముడుపును చెల్లించుకునేందుకు "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరుతో మహా పాదయాత్ర చేపట్టేందుకునూతన ఆధ్యాత్మిక కార్యక్రమానికి రూప కల్పన చేశారు,



# వినియోగదారులు భయాందోళనకు గురికావద్దు

- ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై అపోహలు నమ్మొద్దు
- జిల్లాల్లో కొరత లేదు గ్యాస్ కొరత ఉన్నదని ఎక్కడ నమోదు కాలేదు
- పానిక్ బుకింగ్‌లను నియంత్రించాలి
- జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలి

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: వినియోగదారులు గ్యాస్ కొరత ఉన్నదని ఆందోళన చెందవద్దని, అపోహలు నమ్మవద్దని రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పేర్కొన్నారురబీ పంటలకు సాగునీటి సరఫరా, తాగునీటి అందుబాటు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా మరియు ఎల్పీజీ గ్యాస్ సరఫరా అంశాలపై హైదరాబాద్ నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు , ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు.

# నిరీక్షణ



## అటకెక్కిన యువ వికాసం..!

## ఇప్పట్లో కేటాయింపులు లేనట్లేనా.?

## పథకం అమలపై నీలినీడలు

2లో

ప్రభాతవార్త కోనరావుపేట

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకం అమలుపై నీలినీడలు కమ్ము కున్నాయి. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపో వడంతో రాయితీ రుణాలతో స్వయం ఉపాధి పొందాలనుకున్న యువత ఆశలు ఆవిరవు తున్నాయి. గత జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయితీ. రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేయాల్సి ఉండగా.. ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. అప్పటి నుంచి దరఖాస్తుదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దరఖాస్తులు సమర్పించి సుమారు ఏడాది గడుస్తున్న యువ వికాస్ పథకం అమలు కాకపోవడంతో మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు కంప్యూటర్ కు పరిమితమయ్యాయి.



# నిరీక్షణ

### అటకెక్కిన యువ వికాసం..!
### ఇప్పట్లో కేటాయింపులు లేనట్లేనా.?
### పథకం అమలపై నీలినీడలు

**ప్రభాతవార్త కోనరావుపేట** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకం అమలుపై నీలినీడలు కమ్ము కున్నాయి. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపో వడంతో రాయితీ రుణాలతో స్వయం ఉపాధి పొందాలనుకున్న యువత ఆశలు ఆవిరవు తున్నాయి. గత జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయితీ. రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేయాల్సి ఉండగా.. ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. అప్పటి నుంచి దరఖాస్తుదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దరఖాస్తులు సమర్పించి సుమారు ఏడాది గడుస్తున్న యువ వికాస్ పథకం అమలు కాకపోవడంతో మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు కంప్యూటర్ కు పరిమితమయ్యాయి. కోనరావుపేట మండలంలో 28 గ్రామాల నుంచి లబ్ధిదారులు బీసీలు 1575 ఈబీసీలు47, మైనార్జీ 5 కార్పొరేషన్వి92 ఎస్టీ కార్పొరేషన్169 ఎస్సీ కార్పొరేషన్ 862 మొత్తం 2750 మంది నిరుద్యోగ యువతి యువకులు పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు దరఖాస్తు చేసుకొనుటకు కులం, నివాసం, ఆదాయం, తదితర సర్టిఫికెట్ల కొరకు వేలాది రూపాయలు ఖర్చుపెట్టి, వారాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి, కోటి ఆశలతో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకొని ఏడాది గడుస్తున్న ప్రభుత్వం ఈ పథకం గురించి ఊసే ఎత్తడం లేదని, దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పథకం ప్రారంభంలో బ్యాంకుల్లో సిబిల్ స్కోర్స్ ఉన్నవారికి రుణం మంజూరు చేయాలని, నిబంధనను ప్రభుత్వం మొదట ప్రవేశపెట్టింది. దీంతో యువతి యువకుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో సిబిల్ స్కోర్స్ అనే నిబంధనను ప్రభుత్వం తొలగించింది. దీంతో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. అయినప్పటికీ ప్రభుత్వం పథకం గురించి ఉసే ఎత్తకపోవడంతో తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పట్లో కేటాయింపులు లేనట్లేనా? అధికారులు క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేశారు. రూ.50 వేల యూనిట్లకు దరఖాస్తు చేసుకున్న వారికి యూనిట్లను కేటాయిం చాలనుకున్న ప్రభుత్వం వెనకడుగు వేసింది. యూనిట్ల కేటాయింపు ప్రక్రియను వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి దరఖాస్తు దారులు యూనిట్ల కేటాయింపు కోసం నిరీక్షిస్తున్నారు. యువత ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలతో ఉపాధి పొందవచ్చని ఆశతో ఎదురు చూశారు కానీ యువకుల ఆశలు నిరాశగానే మిగిలాయి ప్రభుత్వం వెంటనే నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ ను అందించాలని ప్రభుత్వాని మండల లబ్ధిదారులు కోరుతున్నారు ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న నిరాశే మిగిలింది. అవధూత తిరుమలేష్ కోనరావుపేట ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ వికాస్ పథకాన్ని అమలు చేసింది స్వయం ఉపాధి పొందాలని గత ఏడాది క్రితం దరఖాస్తు చేసుకున్న కానీ ఇప్పటివరకు పథకాన్ని మంజూరు చేయలేదు




# నేడు కొండగట్టుకు బండి

### అంజన్న ఆశీర్వాద యాత్ర
### 10 వేల మందితో అంజన్నకు మొక్కు చెల్లించుకునేందుకు మహా పాదయాత్ర.. నూతన ప్రజా ప్రతినిధులు, బిజెపి శ్రేణులతో అంజన్న ఆలయానికి
### కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి కొండగట్టుకు
### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌తో పాల్గొననున్న ముఖ్య నాయకులు ఆశీర్వాద యాత్ర సక్సెస్ కు ఏర్పాట్లు పూర్తి

**మల్యాల (జగిత్యాల జిల్లా) ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఏకంగా నేడు 10 వేల మందితో కరీంనగర్ మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమయ్యే పాదయాత్ర తో కొండగట్టు చేరుకొని ఆలయంలో శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు ముందు కట్టిన ముడుపును చెల్లించుకునేందుకు "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరుతో మహా పాదయాత్ర చేపట్టేందుకునూతన ఆధ్యాత్మిక కార్యక్రమానికి రూప కల్పన చేశారు, ఈ మేరకు శనివారం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం లో ఉదయం 6 గంటలకు పూజలు నిర్వహించి, అక్కడనుండి ఇటీవల గెలిచిన పంచాయతీ వార్డు సభ్యులు మొదలుకొని సర్పంచులు ,మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , చైర్ పర్సన్ లతో పాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి కాలి నడకన 40 కిలోమీటర్ల దూరంలో గల కొండగట్టు అంజన్న క్షేత్రానికి చేరుకోనున్నారు, ఆశీర్వాద యాత్రకు రాష్ట్ర నలుమూలల నుండి పార్టీ రహితంగా అంజన్న భక్తుల తో పాటు కాషాయ శ్రేణులు కూడా బండి తలపెట్టిన పాదయాత్రలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు, యాత్ర సందర్భంగా కరీంనగర్ నుండి మార్గ మధ్యంలో కొత్తపల్లి, రామడుగు, వే ధిర, కురిక్యాల, గంగాధర లో పార్టీ శ్రేణులు అభిమానులతో పాదయాత్రకు మహిళల మంగళ హారతితో ఘన స్వాగతం, అల్పాహారం, కాసేపు స్థానిక ఫంక్షన్ హాల్ లో విశ్రాంతి అనం తరం, కొండగట్టు ఘాట్ రోడ్డు ద్వారా అంజన్న ఆలయానికి సాయంత్రం వరకు చేరుకుంటారు, మహా పాదయాత్ర లో దారి పొడువున ఫ్లెక్సీలో ఏర్పడుతోపాటు వేసవి తాపానికి మజ్జిగ అల్పాహారాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు, కాగా పదవ తరగతి పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు ఆటంకం కలగకుండా పాదయాత్ర జరగాలని నిర్ణయించారు.

### కాషాయ వర్ణం కానున్న కొండగట్టు..

ఇదిలా ఉండగా కొండగట్టు అంజన్న క్షేత్రానికి ప్రతి శని మంగళవారం వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు, కాగా కేంద్రమంత్రి బండి సంజయ్ తలపెట్టిన అంజన్న ఆశీర్వాదయాత్ర తో మరింత రద్దీగా మారనుంది, అంతేకాకుండా, ఇటీవలే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాకతో రాష్ట్రవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన కొండగట్టు అంజన్న ఆలయం ఇప్పుడు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విన్ నూతన రీతిలో పదివేల మంది కాషాయ దళంతో కొండగట్టుకు పాదయాత్ర నిర్వహించి సంచలనానికి తేరలేపారు. దీంతో కొండగట్టు అంజన్న ఆలయ మరింత ప్రతిష్ట అగ్రస్థానానికి చేరుకోనుంది, పైగా కొండగట్టు అంజన్న అంటే అందరికీ ఎనలేని భక్తి పారవశ్యం దీనికి తో, ఆలయ అభివృద్ధికి అడుగులు వేసిన పవన్ కళ్యాణ్ రాకతో పాటు కేంద్రంలోని సహాయ మంత్రి , హిందూ టైగర్ గా పేరు ఉన్న ఎంపీ బండి సంజయ్ వేల సంఖ్యలో భక్తులను, నూతన ప్రజా ప్రతినిధులను సమీకరించి పాదయాత్ర కు కొత్త నిర్వచనానికి రంగం సిద్ధం చేయడం హాట్ హాట్ చర్చగా మారింది, ఏదేమైనా, ప్రముఖ నాయకులు అంజన్న ఆలయానికి విశిష్టమైన ప్రతిష్టలు ఏదో విధంగా అగ్రస్థానం కు తీసుకురావడం శుభపరిణామమే మరి!, మరి ఆలయ అభివృద్ధి కూడా అదే విధంగా జరగాలని భక్తులు ఆశిస్తున్నారు.

## వినియోగదారులు
# భయాందోళనకు గురికావద్దు

### ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై అపోహలు నమ్మొద్దు
### జిల్లాల్లో కొరత లేదు గ్యాస్ కొరత ఉన్నదని ఎక్కడ నమోదు కాలేదు
### పానిక్ బుకింగ్‌లను నియంత్రించాలి
### జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వినియోగదారులు గ్యాస్ కొరత ఉన్నదని ఆందోళన చెందవద్దని, అపోహలు నమ్మవద్దని రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పేర్కొన్నారురబీ పంటలకు సాగునీటి సరఫరా, తాగునీటి అందుబాటు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా మరియు ఎల్పీజీ గ్యాస్ సరఫరా అంశాలపై హైదరాబాద్ నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు , ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఎల్పీజీ గ్యాస్ సరఫరాపై రాష్ట్రంలో ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అమెరికా - ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా అపోహలను నమ్మవద్దని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 810 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందని, రాష్ట్రంలో కోటి 29 లక్షల ఎల్పీజీ కనెక్షన్లు ఉండగా రోజుకు సుమారు 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా గ్యాస్ కొరత నమోదుకాలేదని తెలిపారు. అయితే సోషల్ మీడియా లో జరుగుతున్న తప్పుడు ప్రచారం వల్ల వినియోగదారులు అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుంటున్నారని, దీనివల్ల పానిక్ బుకింగ్ పరిస్థితులు ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు. అందువల్ల పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి మాత్రమే ఎల్పీజీ సిలిండర్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యాస్ కొరత పేరుతో అక్రమంగా నిల్వ చేయడం, మళ్లించడం లేదా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఇలాంటి అక్రమాలకు సంబంధించి 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హై లెవల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తామని చెప్పారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి ఎల్పీజీ గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితులను ప్రతిరోజూ సమీక్షించాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో తక్షణమే సమావేశాలు ఏర్పాటు చేసి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు సరైన సమాచారం చేరేలా సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ (। శిశి) సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని, తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావాల్సిన అవసరం లేదని, అవసరమైనంత సరఫరా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, మత్స్యరంగాలను అభివృద్ధి పరచడం ద్వారా రైతుల ఆదాయం పెంచవచ్చని తెలిపారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా విభిన్న రంగాల్లో అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిచయం చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమన్వయం చేసుకొని వారికి అవసరమైన సలహాలు, సాంకేతిక సహాయం అందించాలన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని మంత్రి సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు మార్గనిర్దేశం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు మరియు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర సర్కార్ చేయుత..

### మృతుల కుటుంబాలకు ప్రొసిడింగ్ కాపీలు అందజేత
### ఇచ్చిన మాట నిలుపుకున్న ప్రభుత్వం ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉన్నదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో శుక్రవారం జగిత్యాల పట్టణానికి చెందిన 4గురు గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 20లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ రూరల్ అర్బన్ మండలానికి చెందిన 10 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ....గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది ఉపాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల పరిహారం చాలా గొప్ప కార్యక్రమం. ఏడు గల్ఫ్ దేశాలలో మరణించిన గల్ఫ్ కార్మికులు ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడంతో ఐదు లక్షలు పరిహారం అందుతుంది. గత దశాబ్ద కాలం నుండి గల్ఫ్ సంఘాల ఎన్నారై సంఘాలు ఎన్నారై పాలసి కోసం అనేక మార్లు వినతి సమర్పించారు. ముఖ్యమంత్రి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తూ పేదింటి ఆడబిడ్డకు ముఖ్యమంత్రి అండగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఎమ్మార్వో రామ్మోహన్, సీనియర్ నాయకులు బాలే శంకర్, మహేశ్వర్ రావు, బాల ముకుందం , గడ్డం నారాయణ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ కట్ట రాజేందర్, సర్పంచ్ లు గోడిసెల గంగాధర్, మహేష్, ప్రకాష్, జమున రాజేందర్, ములసపు మహేష్ ,సంగేపు మహేష్ , ఆనంద్ రెడ్డి, కౌన్సిలర్ లు పవిత్ర మహేష్, హరీష్, నాయకులు ఆరుముల్ల పవన్, రాజశేఖర్ రెడ్డి ,మహేందర్, రాజేశ్వర్ రెడ్డి ,శరత్ రావు, మల్లారెడ్డి, సురేందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం నిలిపి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**యుద్ధం నిలుపేసేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, గ్యాస్ కొరత లేకుండా వినియోగదారులు ఇబ్బందులు పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శుక్రవారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదం తో ఇజ్రాయిల్ తొ కలిసి అమెరికా ఇరాన్ పై యుద్ధం చేస్తుండడంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం పై పడుతోంది అన్నారు.అమెరికా శాంతి కాముక దేశంగా అభివర్ణించుకుంటూ మరో దేశం పై దాడి చేయడం సరికాదు అన్నారు ఆపరేషన్ సింధూర తో భారత్ పూర్తిగా పాకిస్తాన్ పై పట్టు సాధించే సమయంలో పాకిస్తాన్ కు అండగా అమెరికా ఇండియా పై ఒత్తిడి చేసి,నిలిపి వేసేలా చేసింది అన్నారు ఐక్యరాజ్య సమితి యుద్ధం నిలిపివేసేందుకు ప్రయత్నం ఎందుకు చేయడం లేదో తెలియడం లేదన్నారుగల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎయిర్ బేస్ ల పై ఇరాన్ దాడి చేయడంతో ఆ ప్రభావం భారతీయుల పై కూడా పడుతోంది అన్నారు.క్రూడాయిల్ ధర పెరగడంతోవాణిజ్య అవసరాలకు వినియోగించే కుకింగ్ గ్యాస్ ప్రభావం పాఠశాలల వసతి గృహాల పై పడుతోంది అన్నారు సామాన్యుడి పై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోంది అన్నారు.భారత ప్రభుత్వంకొరత రాకుండా, అందుబాటులో ఉండేలా..చర్యలు చేపడుతున్న రానున్న రోజుల్లో ధరలు పెరిగే అవకాశం ఉంది అన్నారు యుద్ధం అనంతరం ఊహించిన దానికన్న ఎన్నోరెట్లు యుద్ధ ప్రభావం ఉంటుంది అన్నారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొనీ అవకాశం ఉంది అన్నారు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన తెలంగాణ వాసులు గల్ఫ్ దేశాల్లో లక్షల్లో ఉన్నారు. వారి క్షేమం ఇక్కడ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు అన్నారు.యుద్ధ నివారణకు భారత్ తన వంతు కృషి చేయాలి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన వంట గ్యాస్ ధర వినియోగదారుల పై పడకుండా చూడాలి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలకు అండగా నిలిచేందుకు సిలిండర్ 500 లకే అందజేస్తున్న తరుణంలో సీ ఏం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, వినియోగదారులకు అండగా నిలవాల్సి న బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది అన్నారు గ్యాస్ ధర పెంపు భారం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని సీఎం కు విజ్ఞప్తి చేశారు.ప్రపంచంలోని ముస్లింలకు పవిత్ర మాసం అయిన రంజాన్ లో యుద్ధం నిలిచిపోయేలాశాంతిని కోరుకునే దేశం గా కేంద్ర ప్రభుత్వం యుద్ధం ఆపేందుకు పార్లమెంట్ లో తీర్మానం చేసి, యుద్ధం ఆపేందుకు ప్రయత్నం చేయాలి అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ దుర్గయ్య పుప్పాల అశోక్ రాధా కిషన్ రావు,గాజుల రాజేందర్ ముసుకు దామోదర్ రెడ్డి గుండా మధు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు ఆధ్వర్యంలో, స్థానిక సర్పంచ్ కోదాటి సాయికిరణ్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 250 మందికి పైగా గ్రామస్తులు వైద్య సేవలు పొందగా, 36 మందిని ఉచిత కంటి శస్త్రచికిత్స కోసం రేకుర్తి ఆసుపత్రికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తరలించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సాయికిరణ్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 19 సిలిండర్లు సీజ్.. 7 హోటళ్లపై కేసులు

## గోదావరిఖనిలో గ్యాస్ దుర్వినియోగంపై దాడులు



**గోదావరిఖని,ప్రభాతవార్త:**గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీ జీ సిలిం డర్లను వాణిజ్య అవస రాలకు వినియోగి స్తున్న హోటళ్లపై అధికారులు కఠిన చర్యలు ప్రారంభించారు. గోదావరిఖని పట్ట ణంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 19 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని, 7 హోటళ్లపై కేసులు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ డి. వేణు వెల్లడించారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రాంతంలోని పలువురు హోటళ్లలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గృహ వినియోగానికి మాత్రమే అనుమతించిన ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్న 7 హోటళ్లపై కేసులు నమోదు చేసి, అక్కడి నుంచి మొత్తం 19 సిలిండర్లను సీజ్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.అనుమతులు లేకుండా గృహ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి అక్రమాలపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.గ్యాస్ దుర్వినియోగం లేదా అక్రమ వినియోగం గమనించిన పక్షంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రాగ్ పిక్కర్ మృతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో

(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం మున్సిపాలిటీ పరిధిలో రాగ్ పిక్కర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న బూడిది శ్రీనివాస్ (50) అను వ్యక్తి మృతి చెందినట్లు గోదావరిఖని వన్ టౌన్ ఎస్.ఐ కె. రమేష్ తెలిపారు. జైపూర్ మండలం బెజ్జాల గ్రామానికి చెందిన శ్రీనివాస్ గత కొంతకాలంగా మద్యానికి బానిసై, గోదావరిఖనిలోని వివిధ ప్రాంతాలలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో నిన్న రాత్రి అడ్డగుంటపల్లెలోని మేకల మండి వద్ద స్పృహ లేకుండా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించగా, అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి బంధువుల వివరాలను సేకరించిన పోలీసులు, మంథని మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన మృతుడి చెల్లి బూడిది తిరుమలకు సమాచారం అందించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్.ఐ కె. రమేష్ పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు

# పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:



విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. జూలపల్లి మండల వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు వడుకాపూర్ గ్రామానికి చెందిన పుల్లూరి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు దాడి శ్రీనాథ్,పాలకుర్తి సంపత్ లు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా న్యూ బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస రావు మండల టాపర్ విద్యార్థులకు ప్రథమ బహుమతిగా పదివేల నగదు పారితోషకం,ద్వితీయ బహుమతిగా 5 వేల నగదు అందజేయనున్నట్లు వెల్లడించారు.విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో దాడి కుమార్,కనుకట్ల అజయ్,వేల్పుల రవి,మహేందర్, ఉపాధ్యాయులు కోడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తల్లిదండ్రుల మృతితో మనస్తాపం

### -యువకుడు ఆత్మహత్య

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓ యువకుడు తల్లిదండ్రుల మృతితో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మెట్‌పల్లి పట్టణానికి చెందిన భాస అక్షయ్ (24), తండ్రి నారాయణ, కులం పద్మశాలి. ఇటీవల తల్లిదండ్రులు మరణించడంతో అక్షయ్ తీవ్రంగా మానసికంగా కృంగిపోయి ఒంటరితనాన్ని తట్టుకోలేకపోయాడు. జీవితంపై విరక్తి చెంది మార్చి 10వ తేదీ సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో గడ్డి మందు తాగాడు. అతడిని వెంటనే చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మార్చి 12వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని పెద్దనాన్న కొడుకు భాస మాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మెట్ పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు.

## ఆటోను ఢీకొట్టిన కారు

### -నెల రోజుల శిశువు మృతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

కోరుట్లకు వెళ్తున్న ఆటోను కారు ఢీకొట్టడంతో నెల రోజుల శిశువు మృతి చెందిన ఘటన మెట్ పల్లి పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... షేక్ సుమీర్ తన కుటుంబ సభ్యులు అయిన తల్లి రక్కిం సుల్తానా, అత్త షాహిన్ బేగం, భార్య సమ్రిన్ బేగం, నెల రోజుల కూతురు ఇనాయతో కలిసి షాపింగ్ కోసం ఆటో నంబర్ టీజీ 21 టీ 0532లో కోరుట్లకు వెళ్తున్నారు. గురువారం రాత్రి సుమారు 8:20 గంటల సమయంలో ఆరేపేటలోని ఐసీఐసీఐ బ్యాంకు ముందు చేరుకున్నప్పుడు వెనుక నుంచి వచ్చిన నిస్సాన్ కారు ఏపీ 09 సీఎల్ అతివేగంగా వచ్చి ఆటో వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిన్నారి ఇనాయ తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు కాగా, షాహిన్ బేగంకు ఎడమ చేతికి, రక్కిం సుల్తానాకు తల భాగంలో గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి పరిస్థితి విషమంగా ఉండటంతో నిజామాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో మృతి చెందింది. ఈ ఘటనపై కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మెట్ పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో బాలికకు అసభ్యకర మెసేజ్ *పంపేందుకు బాలుడికి సహకరించిన వ్యక్తి అరెస్ట్*

చందుర్తి, మార్చి 13: ప్రభాతవార్త:

ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మైనర్ బాలికకు అసభ్యకరమైన మెసేజ్ లు, ఫొటోలు పంపించి ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్న మైనర్ బాలుడుకి సహకరించిన వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి సీఐ జి,వెంకటేశ్వర్లు తెలిపారు. పల్లపు నవీన్ అను వ్యక్తి పై కేసు నమోదు చేసి విచారణ జ్యుడీషియల్ రిమండ్ కు తరలించారు, చందుర్తి సీఐ కథనం ప్రకారం తన వద్ద పని నేర్చుకుంటున్న మైనర్ బాలుడి కి , తన ఫోన్, ఇంటర్నెట్ డాటా ఇచ్చి ఇన్‌స్టాగ్రామ్ నుండి మైనర్ బాలికకు చాట్ చేసేలా, వారి మద్య లేని పోనీ ప్రేమ ఆలోచనలను క్రియేట్ అయ్యేలా, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దగ్గర అవ్వడానికి, ప్రయత్నించి ప్రేమిస్తున్నా అని అంటే ప్రేమను నిరాకరించిన బాలికను, బాలుడు తన వద్ద వున్న ఇన్‌స్టాగ్రామ్ చాట్ బయట పెడితే ప్రేమిస్తుంది అంటూ , బాలుడిని ప్రేరేపించిన పల్లపు నవీన్ అనే నిందితుడిని టెక్నాలజీ ద్వారా గుర్తించి, మొబైల్ ఫోన్ ను సీజ్ చేసి రిమాండ్ కోసం కోర్ట్ కు తరలించినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా ఎవరైనా మైనర్లకు ప్రేమ పేరిట ప్రేరేపించిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## విద్యుత్ మోటార్ స్టార్టర్ల అపహరణ

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో గత వారం రోజుల నుండి రైతుల వ్యవసాయ బావుల వద్ద నుండి విద్యుత్తు మోటార్లు,స్టార్టర్ల ను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తున్నారు. నర్సింగాపూర్ గ్రామం చెందిన ఎర్రం శ్రీమన్నారాయణ అనే రైతుకు చెందిన వ్యవసాయ భావి వద్ద నుండి గురువారం రాత్రి స్టార్టర్ ను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. వారం రోజుల క్రితం గ్రామానికి చెందిన అశోక్ అనే రైతుకు చెందిన స్టార్టర్ ను కూడా ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. గ్రామంలోని మరి కొంత మంది రైతుల సంబంధించిన సర్వీస్ వైర్లను కూడా ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు.

# కోరుట్ల మున్సిపల్ బడ్జెట్ రూ.55.54కోట్లు

**ఏకగ్రీవంగా ఆమోదం**

**తెలిపిన కౌన్సిల్ సభ్యులు**

**పట్టణాభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా**

**బడ్జెట్ రూపకల్పన**

**మున్సిపల్ అధ్యక్షురాలు**

**తిరుమల వసం**

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణాభివృద్ధి, సంక్షేమం, మౌళిక వసతుల కల్పన లక్ష ్యంగా మున్సిపల్ బడ్జెట్ను రూపొందించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ వార్షిక ప్రత్యేక బడ్జెట్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల పురపాలక సంఘం 202627 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన రూ.55.54 కోట్ల బడ్జెట్కు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం మున్సిపల్ అధ్యక్షురాలు మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష ్యంగా బడ్జెట్ను రూపొందించామని, రాబోయే రోజుల్లో ఆదాయ వనరులను పెంపొదించుకునేందుకు కౌన్సిలర్లు సమిష్టిగా కృషి చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని రంగాల్లో పట్టణాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతానని స్పష్టం చేశారు. బడ్జెట్లో జీత




భత్యాలకు రూ. 5.40 కోట్లు, పారిశుధ్య నిర్వహణ ఖర్చుల కోసం రూ. 1.55 కోట్లు, కరెంట్ చార్జీల చెల్లింపు కోసం రూ.2.74 కోట్లు, ఋణాల చెల్లింపు కోసం రూ.20 లక్షలు, హరితహారం కోసం రూ. 1.62 కోట్లు, నిర్వహణ వ్యయానికి రూ.3.41 కోట్లు, మిగులు బడ్జెట్లో 1/3 వంతు మౌళిక వసతుల కల్పన, విలీన ప్రాంతాల అభివృద్ధి, అభివృద్ధిలో వెనుకబడ్డ ప్రాంతాలు, బలహీన వర్గాలు, మైనార్టీలు నివసించే ప్రాంతాలు, మురికి వాడల అభివృద్ధి కోసం రూ. 40 లక్షలు బడ్జెట్లో కేటాయించినట్లు మున్సిపల్ చైర్పర్సన్ తెలిపారు. ప్రజా సౌకర్యాల కోసం వివిధ వార్డుల్లో జనరల్ ఫండ్ నుంచి రూ. 84 లక్షలు, వార్డుల వారిగా అభివృద్ధి పనుల నిర్వహణ గ్రాంట్స్ నుంచి రూ. 38.71 కోట్లు వెచ్చించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు షాహిద్ ఉలాద్, కమిషనర్ రవీందర్, డీఈఈ సురేష్, టీపీవో ప్రవీణ్, టీపీఎస్ రమ్య, జీపీవో శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**రసాభాసగా మున్సిపల్ సాధారణ సమావేశం**

పట్టణంలోని మున్సిపల్ అధ్యక్షురాలు తిరుమల వసంత ఆధ్వర్యంలో నిర్వహించిన సాధారణ మున్సిపల్ సమావేశం రసాభసాగా ముగిసింది. వివిధ అభివృద్ధి పనుల బిల్లుల ఆమోదం కోసం కౌన్సిల్లో అధికారులు 35 అంశాలను ప్రవేశపెట్టారు. 34 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. మద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్లో బోటింగ్, లైటింగ్ కోసం రూ. 10 లక్షలు కేటాయించడాన్ని బీఆర్ఎస్ కౌన్సిలర్లు వ్యతిరేకించారు. మద్దుల చెరువులో ఇప్పటికే బోటింగ్ సౌకర్యం వుందని నిధుల కేటాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో మిగతా సభ్యులు కూడ మద్దతు తెలపడంతో అధికారులు అంశాన్ని తొలగించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అవాంతరాలు ఎదురౌతున్నాయని, నీటి ఎద్దడి ఉన్న వార్డుల్లో బోరు బావులు, ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు సభలో ప్రస్తావించారు. రంజాన్ వేడుకల్లో భాగంగా ఈద్గా మైదానంలో మౌళిక వసతుల కోసం మున్సిపల్ నిధులు రూ. 2 లక్షలు కేటాయించడంపై బీజేపీ, బీఆర్ఎస్ మైనార్టీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. హిందువుల పండుగలైన దసరా, బతుకమ్మ, వినాయకచవితి ఉత్సవాలకు మున్సిపల్ నుంచి నిధులు కేటాయించాలని బీజేపీ కౌన్సిలర్లు అధికారులతో గొడవకు దిగారు. దీంతో కొద్దిసేపు సభలో ఉద్రిత్త నెలకొంది. అధికారులు సర్దిచెప్పడంతో ఇరువర్గాలు శాంతించాయి.

# పదవతరగతి పరీక్షలకు ఏర్పాటు పూర్తి

**ఎంఈఓ ఆకుల లక్ష్మి నర్సయ్య**

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రం పరిధిలోని రెండు(02) సెంటర్లలో శనివారం నుండి ప్రారంభమయ్యే ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖ అధికారి ఆకుల లక్షీ ్మనర్సయ్య తెలిపారు. పరీక్షలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు మండలంలోని ప్రతి పరీక్షా కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్, సీసీ కెమెరాలు, సీటింగ్ ప్లాన్ ప్రదర్శన, సరిపడ లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాథమిక సౌకర్యాలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అలాగే పరీక్షల నిర్వహణలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను కచ్చితంగా పాటిస్తూ సమయానికి హాజరై పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పరీక్షా నియమాలను కఠినంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకువచ్చి పరీక్షా నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారి సూచించారు.

# జిల్లాస్థాయి ఉమెన్ అచీవర్స్ పురస్కారానికి ఎంపికైన ఉపాధ్యాయురాలు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలం వెంకట్రావుపేట పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న భోగ రజిత జిల్లాస్థాయి ఉమెన్ అచీవర్స్ పురస్కారానికి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. విద్యారంగంలో ఆమె చూపుతున్న కృషి, విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రంగాలలో సాధించిన విజయాలను అభినందిస్తూపురస్కారాలను అందజేశారు. వెంకట్రావుపేట పాఠశాల నుంచి జిల్లాస్థాయి ఉమెన్ అచీవర్గా ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పల్లి స్వప్నతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు భోగ రజితను అభినందించారు. ఆమె మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, మండలానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లతా, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రాజబాబు, జగిత్యాల, ధర్మపురి మున్సిపల్ చైర్మన్లు, జిల్లా సంక్షేమ అధికారి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి పరీక్షలకు పూర్తయిన ఏర్పాటు

**ఎంఈవో గంగుల నరేషం**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలో శనివారం నుండి ప్రారంభమయ్యే ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖ అధికారి గంగుల నరేషం తెలిపారు. పరీక్షలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు, పట్టణంలోని ప్రతి పరీక్షా కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్, సీసీ కెమెరాలు, సీటింగ్ ప్లాన్ ప్రదర్శన, సరిపడ లైటింగ్, ఫ్యాన్లు,తాగునీటి సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాథమిక సౌకర్యాలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అలాగే పరీక్షల నిర్వహణలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు తమ విధులను కచ్చితంగా పాటిస్తూ సమయానికి హాజరై పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పరీక్షా నియమాలను కఠినంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే విద్యార్థులు ఆన్లైన్ లో తీసుకువచ్చిన హాల్ టికెట్స్ అనుమతించాలని ఆదేశించారు.విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకువచ్చి పరీక్షా నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారి కోరారు.




# అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన పోరుమల్ల విద్యార్థులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్ర స్థాయికి పోరుమల్లలోని సన్రైజ్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనారు. మెట్ పల్లి లోని వివేకనంద స్టేడియంలో మార్చి 6న జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో అయిండ్ల షారోన్ అగస్టిన్ 600 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, చొప్పరి విరాట్ 60 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించారు. వీరిద్దరూ మార్చి 15న వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొననున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఎడ్వర్డ్ జోయల్ తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడానికి కృషి చేసిన పి ఈ టీ దార దిలీప్ ను, ఎంపికైన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ తోటి తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, గ్రామస్థులు అభినందించారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ సామాగ్రి అందజేత

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ సామగ్రిని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమయ్యే పరీక్షల్లో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుతూ ప్రతి విద్యార్థి 100 శాతం ఉత్తీర్ణత సాధించి చదువుతున్న పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా సుమారు 400 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్స్, స్టేషనరీ అందిస్తున్న చేపూరి నాగరాజును పలువురు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగసుధ రాణి, ఎ స్. ఓ నిషత్,, షాహీదా గంగాజల, రాజకుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, ప్యాక్ డైరెక్టర్ గడం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపు రాజిరెడ్డి, యువ నాయకులు మధుకర్, చందు, నవీన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# మొల్లమాంబ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల శాలివాహన మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మొల్లమాంబ 15వ శతాబ్దంలో రామాయణంను సులభమైన సరళిలో తెలుగులో రచించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుంపేట రవి, కార్యదర్శి శనిగరపు రమేష్, కోశాధికారి దుంపేట ఆంజనేయులు, మండల న్యాయ సలహాదారులు చిలువేరి రాజశేఖర్, శనిగరపు సత్యనారాయణ, మరుపాక రాజా బుమయ్య, చిలివేరి గంగారాం, ఎదులాపురం జలపాతి కేలేటి రాజారాం పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## -మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 13, ప్రభాతవార్త:





విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో, నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి భోజనశాల, వంటశాల, అత్యవసర సామాగ్రి నిల్వలు, విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం 3 శాతం పెంపొందిందని, మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులకు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తో కలిసి పరిశీలించారు. కార్యక్రమం అమలుపై గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్/చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు/ కౌన్సిలర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డులలో 3, 4 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి అందిన దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని దేవులవాడ, మందమర్రి, తిమ్మాపూర్, కోటపల్లి ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల అధికారులు ఉపాధ్యాయులు, 14వ డివిజన్ కార్పొరేటర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంవత్సరం ముగింపు

### పన్ను బకాయిదారులకు హెచ్చరిక



**గోదావరిఖని, ప్రభాతవార్త:**ఆర్థిక సంవత్సరం ముగింపు సమీపిస్తున్న నేపథ్యంలో పన్ను బకాయిల వసూళ్లపై అధికారులు దృష్టి కేంద్రీకరించారు. పూర్తి స్థాయిలో బకాయిలను వసూలు చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వార్డు అధికారులు, రెవెన్యూ విభాగం సిబ్బందితో ఆమె పన్ను వసూళ్ల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, భారీ బకాయిలు ఉన్న ఆస్తి యజమానులకు వెంటనే రెడ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. గడువు తేదీ దాటినప్పటికీ పన్నులు చెల్లించని వారికి మున్సిపల్ సేవలను నిలిపివే యాల్సి ఉంటుందని హెచ్చరించారు. డివిజన్‌లలో ఆన్ అసెస్డ్, అండర్ అసెస్డ్ ఆస్తులు లేకుండా చూడాలని సూచించారు. ప్రతి నిర్మాణం పన్ను పరిధిలోకి రావడం ద్వారా నగర పాలక సంస్థ ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు ఆంజనేయులు, ఖాజా, సీనియర్ అసిస్టెంట్ సాగర్, జూనియర్ అసిస్టెంట్ సౌమ్యతో పాటు వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ 22 వ విడత నిధులు విడుదల

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తేలుకుంట రైతు వేదిక నందు పీఎం కిసాన్ 22 వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృశ్య శ్రావణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష, తేలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, గ్రామపంచాయతీ పాలక వర్గం సభ్యులు, చీమలపేట గ్రామ సర్పంచ్ లంక స్వామి, కంకణాల జ్యోతిబస్, ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి నుండి నైట్ హాల్ట్ బస్సును తిరిగి ప్రారంభించాలి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నుండి శ్రీరాంపూర్‌కు నైట్ హాల్ట్ బస్సును తిరిగి ప్రారంభించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి డిసిసి ఎక్స్ సెక్రటరీ నంకె రామ్మూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మంత్రికి వినతి అందజేశారు. గతంలో రాత్రి 9.00 గంటలకు పెద్దపల్లి నుండి బయలుదేరి శ్రీరాంపూర్ చేరుకునే నైట్ హాల్ట్ బస్సు విద్యార్థులకు, ప్రయాణికులకు, వ్యాపారులకు, సింగరేణి కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని పేర్కొన్నారు. అలాగే ఉదయం 4.00 గంటలకు శ్రీరాంపూర్ నుండి బయలుదేరే బస్సు పాల వ్యాపారులకు, ఉద్యోగులకు, కూరగాయలు అమ్మే రైతులకు ఎంతో అనుకూలంగా ఉండేదని గుర్తు చేశారు. బస్సు నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా బస్సును వెంటనే పునరుద్ధరించాలని శ్రీరాంపూర్ ప్రజల తరపున ఆయన కోరారు.

## అధిక ఎరువులతో చీడ పీడిత ఉధృతి ఎక్కువ

ఏడిఏ శ్రీనాథ్.

**ఓదెల, ప్రభాతవార్త:**ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదిక లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) , వ్యవసాయ శాఖ అలాగే తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టి ఆర్ వి కె) కరీంనగర్ ఆధ్వర్యం లో రైతులకు ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం, బిటి 3 పత్తి విత్తనాల వలన కలిగే నష్టాలు అదేవిధంగా ప్రస్తుత సాగు చేస్తున్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు ఆర్ పిఎల్ ట్రైనింగ్ అలగే సామర్థ్యం పెంపుదల (కెపాసిటీ బిల్డింగ్) కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమములో ఓదెల గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులు అధికారుల, శాస్త్రవేత్త ల సలహాలు సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్త డా. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేసుకోవాలి భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వేసుకోవాలి అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్ మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటిస్తూ సాగులో మెలకువ ల తో అధిక దిగుబడులు సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు , రైతులు పాల్గొన్నారు

## గర్భిణీ మహిళలు, వృద్ధులకు వైద్య పరీక్షలు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భిణీ మహిళలు, వృద్ధులకువైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వంఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికిమందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వేణు మాధవ్, సంపత్, శశికళ, ఎంపీసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండినారాయణ, ఉప సర్పంచ్ అభిలాషతో పాటు ఎంఎలెచ్పీ అర్చన, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## సబ్ జైలులో ఖైదీలకు ఉచిత వైద్య పరీక్షలు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉప కారాగారంలో ఖైదీలకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఖైదీలకు పలు రకాల రక్త పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఖైదీలందరికీ ఉచితంగా హెచ్ఐవి, హెపటైటిస్, బి.పి, ఇతర రక్త పరీక్షలు చేసినట్లు తెలిపారు. పరీక్షల అనంతరం ఎవరికైనా వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ అయితే, వారికి ప్రభుత్వ పరంగా ఉచితంగా మందులు అందజేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. జైలులో ఉన్న ఖైదీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మెడికల్ కళాశాల పాథాలజిస్ట్ డాక్టర్ కె. ప్రవీణ్, వైద్య అధికారులు సంతోశ్, సుమలత, ఐసీటీసీ సిబ్బంది పాల్గొని ఖైదీలకు వైద్య సేవలు అందించారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

-జిల్లావిద్యాధికారి రాము



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జిల్లా పరిషత్ సంగం పల్లె ఉన్న త పాఠశాల ను శుక్రవారం ఆకస్మికంగా జిల్లా విద్యాధికారి రాము గారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థుల ఉద్దేశించి జాగ్రత్తగా, ప్రణాళికా ప్రకారంగా చదవాలని, చదివిన దాన్ని మననం చేసుకోవాలని, దాన్ని పరీక్షలో అర్థమయ్యే విధంగా మంచి హ్యాండ్ రైటింగ్ తో ఎగ్జామ్స్ రాయాలని కోరినారు. అలాగే విద్యార్థులు ఈ పరీక్షలు హాజరై నంతకాలము ఎలాంటి జంక్ ఫుడ్ తీసుకోకుండా మంచి ఆరోగ్యమైనటువంటి అలవాట్లను కలిగి, ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువుకొని పరీక్షలు రాసి అందరూ కూడా 100 శాతం పాస్ కావాలనీ సూచించారు. విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని జగిత్యాల జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా మంచి గుణాత్మకమైన ఫలితాలను సాధించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులఅందర్నీ కోరినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగాధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మరియు ఉపాధ్యాయులు రాజేష్, రవికుమార్, గంగాధర్, సతీష్, తిరుమల, ఫాతిమా పోచయ్య లూ పాల్గొన్నారు

# మెట్‌పల్లి మున్సిపాలిటీ బడ్జెట్ 4058.58 లక్షలు
## నూతన కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:






మెట్‌పల్లి మున్సిపాలిటీ 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్, అధికారులతో కలిసి కౌన్సిల్ సాధారణ బడ్జెట్ సమావేశంలో శుక్రవారం ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో మొత్తం ఆదాయం రూ. 4058.58 లక్షలుగా అంచనా వేయగా, మొత్తం వ్యయం రూ. 4054.22 లక్షలుగా ప్రతిపాదించారు. దీంతో రూ. 4.36 లక్షల మిగులు బడ్జెట్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. బడ్జెట్ వివరాల ప్రకారం, పన్నులు, వివిధ ఫీజులు, గ్రాంట్లు తదితర మార్గాల ద్వారా ఆదాయం సమకూరనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు సిబ్బంది జీతభత్యాలు, పరిపాలనా వ్యయాలు, అభివృద్ధి పనులు, విద్యుత్ ఖర్చులు, నిర్వహణ వ్యయాలు వంటి అంశాలకు వ్యయం కేటాయించారు. పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి ప్రజలకు అవసరమైన సేవలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం కౌన్సిల్ సమావేశంలో 38 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు చేతులు ఎత్తి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ బడ్జెట్ ద్వారా పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కమిషనర్ స్పందన, కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎంపీ అర్వింద్ ధర్మపురి లేఖ**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** రాబోయే గోదావరి పుష్కరాలు–2027ను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో గోదావరి నది తీర ప్రాంతాల్లో ఉన్న ఘాట్‌ల వద్ద సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో గోదావరి తీరం వెంట ఉన్న ఘాట్‌లకు పుష్కరాల సమయంలో కోట్లాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా కందకుర్తి, పోచంపాడ్, తడపాకల్, ఎర్దండి, వేములకుర్తి, మూలరాంపూర్, వాల్గొండ, మొగిలిపేట, వివిరావుపేట్ , వంటి ప్రధాన ఘాట్‌ల వద్ద భారీగా భక్తుల రద్దీ ఉండే అవకాశముండడంతో ఈ ప్రాంతాల్లో ముందస్తుగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఘాట్‌ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య సదుపాయాలు, పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక సేవలు, విద్యుత్ సరఫరా, హైమాస్ట్ లైట్లు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, పార్కింగ్ ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రాళ్ళవాగు ప్రాంతంలో పెద్ద పులి సంచారం

**రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**మెటుపల్లి అటవీశాఖ డిప్యుటీ రేంజ్ అధికారి అరుణ్ కుమార్.**





**మెట్ పల్లి, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా, నిజామాబాద్ జిల్లా సరిహద్దు ప్రాంతం అయిన కోనాపూర్ రాళ్ళవాగు మత్తడి వద్ద పెద్ద పులి సంచరించినట్లు గుర్తించామని, ఇరు జిల్లాల సరిహద్దు రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెటుపల్లి అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా అటవీ శాఖ అదికారులు, మెటుపల్లి అటవీశాఖ రేంజ్ అధికారులు కలిసి శుక్రవారం సాయంత్రం పెద్ద పులి పాద ముద్రలు గుర్తించామని, రైతులు పంట పొలాల వద్ద విద్యుత్ తీగలు అమర్చవద్దని పేర్కొన్నారు. కొనాపూర్ రాళ్ళావాగు పరిసర గ్రామాలైన పాటిమీదితండా, ఆత్మకూర్, కథలాపూర్ మండల కేంద్రాలైన కలికోట పరిసర గ్రామాల రైతులు, ప్రజలు, రాత్రి వేళల్లో బయటకు వెళ్ళవద్దని ఆయన సూచించారు.

# జువెలర్స్ షాపులో చోరీ..

**20 గ్రాముల బంగారం అపహరణ**




**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని శుక్రవారం ఓ జువెలర్స్ షాపులో చోరీ ఘటన చోటుచేసుకుంది. బాధితుని వివరాల ప్రకారం పట్టణంలోని గ్రంథాలయం రోడ్డులో గల రవికుమార్ జువెలరీ షాపు పట్రాను పగులగొట్టి షాపులోకి ప్రవేశించిన దొంగలు బంగారం దోచుకెళ్లారు. షాపు సెంటర్ తెరిచి ఉన్న సమయంలో గమనించిన స్థానికులు వెంటనే షాపు యజమానికి సమాచారం అందించారు. దీంతో యజమాని వచ్చి పరిశీలించగా దాదాపు 20 గ్రాముల పైగా బంగారం ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. అంతేకాకుండా మరో లక్ష రూపాయల నగదు కూడా దొంగిలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. షాపు చుట్టుపక్కల సీసీ కెమెరాల ఆధారంగా దొంగలను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు

# మెట్‌పల్లి వార్త



# పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం డ్రై డే నిర్వహించారు. డ్రై డే సందర్భంగా మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా కుండీలలోని నీటిని తొలగించి శుభ్రపరుచుకోవాలన్నారు. టైర్ల లో నీటి నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు అజయ్, పందిరి రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, అశోక్, నరేష్, నిజాం పాల్గొన్నారు.

# పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నుల పంపిణీ.

మెట్ పల్లి కల్చరల్, ప్రభాత వార్త:

పట్టణంలోని 15వ వార్డు చావిడి వద్ద ఉన్న ఉర్దూ మీడియం



పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. త్వరలో ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూషరాకేష్ సైనిక్ ఫౌండేషన్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ మాట్లాడుతూ విద్య నేటి సమాజంలో ఎంతో ముఖ్యమని, విద్య ద్వారా సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం విద్యార్థులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరిగెల రాకేష్‌తో పాటు పాఠశాల యాజమాన్యం, ఇతరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ, ఎంపీ అరవింద్ చిత్రపటాలతో కౌన్సిల్ మీటింగ్ కు హాజరు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలను మున్సిపల్ కార్యాలయంలో ఉంచాలని కోరుతూ బిజెపి కౌన్సిలర్లు శుక్రవారం చెన్నకేశవనాథ ఆలయంలో పూజలు నిర్వహించి అట్టి చిత్రపటాలను మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి తీసుకువెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం దేశ ప్రధాని మోదీ నిజామాబాద్ ఎంపీ అరవింద్ చిత్రపటాలు మున్సిపల్ కార్యాలయంలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు బొడ్ల రమేష్ ధోనికెళ్ల శిరీష నవీన్, అరిసె వనజ మురళి, బొడ్ల ఆనంద్, అరిగెల అనూష రాకేష్, ధర్మపురి స్వరూప వేణు, కోయల్ కార్ స్రవంతి లింగేశ్వర్, బొడ్ల వసుధ నాగేష్, పుదుకారపు దివ్య కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

వదంతులు, అసత్య ప్రచారాలు నమ్మవద్దు

కలెక్టర్ గరిమ అగ్రవాల్

జిల్లా ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సమావేశం



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిలిండర్ల పంపిణీ, స్టాక్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కమిటీ సభ్యులు, సిలిండర్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీ జిల్లా చైర్మన్ గా కలెక్టర్, కన్వీనర్ గా జిల్లా పౌరసరఫరాల అధికారి, సభ్యులుగా వివిధ శాఖల అధికారులు ఉంటారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సూచించిన ధరలకు మాత్రమే సిలిండర్లను విక్రయించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లు, స్కూళ్లు, అనాథ ఆశ్రమాలు, ఆస్పత్రులకు ఇబ్బంది లేకుండా సిలిండర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించవద్దని, బ్లాక్ దందా చేయవద్దని సూచించారు. సిలిండర్ పక్కదారి పట్టినా బ్లాక్ దందా చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాభాయ్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, అఫ్జల్ బేగం, సౌజన్య, రూపేష్, లక్ష్మీ మ్రరాజం, రజిత, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు గంప బాలకృష్ణ, గడ్డం వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

డిఎల్పిఓ వీరభద్రయ్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని డిఎల్పిఓ వీరభద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్నారు. ప్రజా పాలన లో భాగంగా గ్రామంలోని మురికి కాలువలు, మంచినీటి సౌకర్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామంలో చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, అదేవిధంగా డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఎంపీ ఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ల తోపాటు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## మహిళాచట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని 5వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందర్భంగా మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెహ్రూ నగర్ ఆర్ఎంపి భవనం నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అనేక సంవత్సరాలు పోరాటాలు చేసి లైంగిక వేదిక చట్టం. వరకట్న నిషేధ చట్టం ఆస్తి హక్కు చట్టం నిర్భయ చట్టం సమాన పనికి సమాన వేతనం. ఇవన్నీ సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు సూరం పద్మ . ఆడెపు రజిత. గడప మాధవి.. నేల పెళ్లి శ్యామల. మల్లారపు నరసవ్వ. గురజాల మమత. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ ప్రభాత వార్త:** రామాయణాన్ని సంస్కృతంలో నుంచి తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబా జయంతి వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రములో శాలి వాహన యువజన సంఘం ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. మొల్ల మాంబ చిత్రపటానికి పుల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ రామాయణాన్ని సరళంగా తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. రాబోయే మొల్లమాంబా జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అనసూర్య, చంద్రయ్య లు శుక్రవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ కెకె మహేందర్ రెడ్డి పంపించిన చిరు కానుకను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం లబ్ధిదారులు ప్రజా పాలన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నరసింగం గౌడ్, నాయకులు బైరినేని రాము, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగేల రాజు, మిరాల శ్రీనివాస్, నారా గౌడ్, రవీందర్ రెడ్డికాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై పరిశీలన

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల, నేరెళ్ల గ్రామాలను ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక అధికారి, ఎస్ ఆర్ డి ఎస్ సెక్రటరీ శ్రీనివాస్ సందర్శించి తడి చెత్త, పొడి చెత్త నిర్వాహణ పై ఇంటింటా తిరిగి నిర్వహణ అమలు తీరు పై గ్రామస్తులతో మాట్లాడి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ పై పలు సూచనలు చేశారు. అనంతరం కంపోస్ట్ షెడ్ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, మండల పంచాయతీ అధికారి మీర్జా అఫ్జల్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్య దర్శులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే మందుల సామేల్‌పై చర్యలు తీసుకోవాలి



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకార మహోత్సవములో బ్రాహ్మణులను కించ పరిచే వ్యాఖ్యలు చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే సామేల్ పై చర్యలు చేపట్టాలని ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ ఒగ్గు నర్సయ్య డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన పురోహితులు రాజు శర్మ హాజరై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. అయితే ఈ ఆశీర్వచనాలపై కల్వకుర్తి ఎమ్మెల్యే స్పందిస్తూ పురోహితుడు ఆశీర్వదించాడా లేక బూతులు తిట్టాడా అంటూ అత్యంత హేయమైన రీతిలో వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. తన అనుచిత వ్యాఖ్యలకు ఎమ్మెల్యే వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## బోర్ మోటారు బిగింపు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ సహకారంతో మండలములోని రహీంఖాన్ పేట ఎస్సీ కాలనీ వద్ద 50 వేల రూపాయల వ్యయంతో శుక్రవారం గ్రామస్తులు సింగిల్ ఫేజ్ బోర్ మోటార్ బిగించారు. వేసవి దృష్ట్యా ప్రజలకు ఎలాంటి మంచి నీటి కొరత లేకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత

**ముస్తాబాద్ ప్రభాత వార్త:** మండల కేంద్రానికి చెందిన గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ కొన్ని రోజుల నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలుసుకున్న ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ కి తెలియజేయగా వెంటనే ఉస్మానియా ఆస్పత్రిలో ప్రత్యేకమైన చికిత్స అందించాల్సిగా 5 లక్షల ఎల్ఓసి శుక్రవారం అందించారు.

## మూడో రోజు కొనసాగిన నిరసన సమ్మె

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల విద్యుత్తు కార్మికుల 72 గంటల విధుల బహిష్కరణలో భాగంగా మూడవ రోజు కొనసాగుతున్న అసిస్టెంట్ హెల్పర్ల నిరసన కుటుంబ సభ్యులతో కలిసి నిరసన దీక్ష చేశారు. కార్మికులు, తమ డిమాండ్ల సాధన కోసం కుటుంబ సభ్యులతో చంటి పిల్లలతో సహ సామూహిక దీక్షలో పాల్గొన్నారు .సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలవాల స్వామి , క్రియేటివ్ నాయకులు తదితరులు , కార్మికులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం సంబధించిన నిబంధనలు సడలించాలి

**-జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్**

సారంగాపూర్ ప్రభాతవార్త :





కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిబంధనలు కఠిన తరం చేయడం వల్ల రాష్ట్రాలకు ఇబ్బందిగా మారిందని నిబంధనలు సడలించడం ద్వారా గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులకు గ్రామాలకు ఉపయోగంగా ఉంటుందని జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలోసారంగాపూర్ మండలనికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 3 లక్షల 25 వేల రూపాయల చెక్కులను,10 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయలు చెక్కులను,పెంబట్ల గ్రామానికి చెందిన హన్మండ్ల రాజేశం గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ సారంగాపూర్ మండలంలో 11 మహిళా సంఘ భవనాలు మంజూరు అయ్యాయి అని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిబంధనలు కఠిన తరం చేయడం వల్ల రాష్ట్రాలకు ఇబ్బందిగా మారిందని నిబంధనలు సడలించడం ద్వారా గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులకు గ్రామాలకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు.మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేసి గృహప్రవేశాలు చేసే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు మండలంలో అటవీ ప్రాంతగ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతుల విషయంలో ప్రభుత్వపరంగా కృషి చేస్తామని అన్నారు.రేచపల్లి గ్రామంలో పశు వైద్య శాల సమస్య తన దృష్టికి వచ్చిందని నిధులు మంజూరుకు కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వహీదోద్దిన్,ఎంపీవో సలీం సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వాల్మీకి రాసిన రామాయాణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి ఐదు రోజుల్లో అందరికి అర్థం అయ్యే విధంగా రచించిన మహిళా కవయిత్రి కుమ్మర మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శాలివాహన సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో ఉన్న శాలివాహన సంఘ భవనంలో శుక్రవారం మొల్లమాంబ 585వ జయంతి వేడుకలను లింగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు సిరికొండ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణతో పాటు వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్ తదితరులు మొల్లమాంబ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. 16వ శతాబ్దంలో శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ గుర్తింపు పొందిందన్నారు. మహిళలతో పాటు కుమ్మరి కులస్థులు మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతూ ఆమె ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం జిల్లా కేంద్రంలో మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా జగిత్యాల ప్రాంత నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు శంకరయ్య, జిల్లా వృత్తి విభాగం అధ్యక్షుడు మామిడిపెల్లి మహిపాల్, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు చింతకింది నరేష్, జిల్లా కోశాధికారి సిరికొండ రాజన్న, సహాయ అధ్యక్షుడు సిరికొండ వెంకటి, కోశాధికారి అనిల్, ఉపాధ్యక్షుడు గంగాధర్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, నాయకులు సిరికొండ మొండయ్య, సిరికొండ రాజేశం తదితరులు ఉన్నారు.

# హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం తిప్పన్నపేట గోపాల్ రావు పేట గ్రామంలో వెలసిన హనుమాన్ ఆలయంలో శనివారం నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని,శుక్రవారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి, శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్టాపన జరగడం శుభపరిణామమని, ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్,సర్పంచ్ దావా తిరుపతి, మాజీ సర్పంచ్ లు రౌతు రాజలింగు,రౌతు గంగాధర్,మాజీ ఎంపీపీ ములసపు లక్ష్మీ, ములసపు మహేష్,శేఖర్, గంగారెడ్డి,పలువురు నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ చింతకుంటలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, దశమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక కుంకుమార్చన, లలిత సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, సుజాత, హర్షిణి, నీరజ, రుచిత, కీర్తన, గంగవ్వ. అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల వార్త

# 10వ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జిల్లా పరిధిలోని 68 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంట వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో వుంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రల చుట్టుపక్కల ఏలాంటి సభలు,సమావేశాలు, ర్యాలీలను,మైకులు, డీజేలతో ఊరేగింపులు,దర్నలు,నిర్వహించరాదని పెర్కొన్నారు.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు మూసివేయాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసే విధంగా ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది.జనరల్ కోర్సులకు సంబంధించి 5671 విద్యార్థులకు గాను 5571 విద్యార్థులు హాజరు కాగా 100 విద్యార్థులు గైర్హాజరయ్యారు మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 546 విద్యార్థులకు గాను 494 విద్యార్థులు హాజరు కాగా 52 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 97.55 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. శుక్రవారం తో జనరల్ విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సర పరీక్షలు ముగిసినవి.ఎవరైనా విద్యార్థులు పరీక్షలు సరిగా వ్రాయలేదని అనుకుంటున్న వారు మే నెలలో జరుగబోయే సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం కావాలని, సమయాన్ని వృదా చేయరాదని పరీక్షల కన్వీనర్ శ్రీ బి. నారాయణ సూచించారు. ఎలాంటి అనుచిత నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, విద్యార్థులు ఏదైనా మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ తెలిపారు.

# మైత్రి పీస్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ బుద్ధా పీస్ అవార్డు ప్రదానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంకు చెందిన సీనియర్ న్యాయవాది మామిడాల పాండురంగ విట్టల్ కు న్యూ ఢిల్లీ లో మైత్రి పీస్ ఫౌండేషన్ వారు ఆసియాన్ బిజినెస్ మీట్ 2026 అంతర్జాతీయ వేడుకల సందర్భంగా ఇంటర్నేషనల్ బుద్ధా పీస్ అవార్డు ను న్యూ ఢిల్లీ లోని రిపబ్లిక్ ఆఫ్ ది యూనియన్ ఆఫ్ మాయన్మార్ రాయబార కార్యా లయంలో శుక్రవారం రాయబారి జావో అందజేశారు. సామాజిక, సాంస్కృతిక ప్రచారం, మరియు సమాజ అభివృద్ధి, కార్యక్రమాలను ప్రోత్సహి స్తున్నందుకు గాను ఈ అవార్డును ప్రదానం చేసారని తెలిపారు.

# ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్ర ఉప కారాగారం ఖైదీలకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఖైదీలు అందరికీ ఉచితంగా హెచ్ఐవి, హెపటైటిస్, బి.పి, రక్త పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత ఉచితంగా మందులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల పాథాలజిస్ట్ డాక్టర్ కె ప్రవీణ్, వైద్య అధికారులు సంతోష్, సుమలత, ఐసిటిసి సిబ్బంది ఉన్నారు.

# కరీంనగర్ వార్త

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదు

## ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు

## యధావిధిగానే సరఫరా జరుగుతుంది

## సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు

## కలెక్టర్ చిత్ర మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. జిల్లాలో గ్యాస్ కు నిలువలు సరిపడా ఉన్నాయని పేర్కొన్నారు. యధావిధిగా సరఫరా జరుగుతూనే ఉందని తెలిపారు.శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు సివిల్ సప్లై, రవాణా, విద్య ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.. గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి హాస్టలు, పాఠశాల గురుకులాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు.. ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్ల ను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షి ంచేందుకు కలెక్టర్ చైర్మన్ డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డీఈవో, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ ఓ, సేల్స్ మేనేజర్ హెచ్పీసీఎల్ బిపిసిఎల్ ఎల్పిజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 12వ తేదీన జిల్లాలో కమర్షియల్ గా వాడుతున్న 39 డొమెస్టిక్ సిలిండర్ లను అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా 15 కేసులు నమోదు చేశారని చెప్పారు. గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9154249727లోసంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్ ,డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగారావు,డిసిపి వెంకట్ రమణ,జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి,వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్,ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మ రాధా కిషన్, హరికృష్ణ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# విద్యార్థులు విజయోస్తూ..!

## పది ఫలితాలతో మెరవాలి బండి సంజయ్ సందేశం

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*



కన్నవారి కలలను నెరవేర్చేందుకు.. ఉజ్వల భవిష్యత్తును అందుకునేందుకు పదవతరగతి విద్యార్థులు ఈనెల 14వ తేదీ నుంచి జరిగే పరీక్షలను మంచిగా రాసి ఉత్తీర్ణులు అవ్వాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష రాయనున్న 5, 17,727 మంది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తూ ఒక ప్రకటన శుక్రవారం విడుదల చేశారు.పరీక్ష కేంద్రాలకు సమయానికన్నా అరగంట ముందు కచ్చితంగా వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పరీక్ష రాయనున్న విద్యార్థులందరికీ ముందస్తుగా అభినందనలు తెలిపారు. పరీక్షల సమయంలో అనవసరమైన ఆందోళన ఒత్తిడికి గురి కాకూడదని ఇన్నాళ్లు శ్రద్ధతో చదివిన సబ్జెక్టులను పునశ్చరణ చేసుకొని మంచిగా పరీక్ష రాయాలని హితవు పలికారు. గతేడాది పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా ఉత్తీర్ణతా పరంగా ఆరో స్థానంలో, సిరిసిల్ల జిల్లా ఐదవ స్థానంలో నిలిచిందని అన్నారు.ఈసారి తప్పకుండా రెండు జిల్లాలు మొదటి,రెండవ స్థానాల్లో నిలిచి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలని సూచించారు.అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పోలీసులు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.రవాణా పరంగా ట్రాఫిక్ పరంగా ఇబ్బంది ఉండకుండా చూడాలని సూచించారు.ఈ నెల 14న చేపడుతున్న కొండగట్టు అంజన్న పాదయాత్ర సమయంలోను ఎక్కడ కూడా విద్యార్థులకు అసౌర్యం కలగకుండా చూసుకుంటామని ఈ దిశగా నాయకుల్ని, కార్యకర్తలను సమాయత్తం చేశామన్నారు.

# అల్ఫోర్స్ లో వార్షికోత్సవ వేడుకలు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులకు ఆనందంతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ దామెర్ల ప్రీతి , అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి లు అన్నారు. కరీంనగర్ వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో "సంచిత" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులకు తప్పనిసరిగా పుస్తక పఠనంతో పాటు పలు విషయాల పట్ల విశ్లేషణ కల్పించాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జరుగుతున్నదన్నారు.విద్యార్థులు తప్పనిసరిగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఆ లక్ష్యాల సాధనకై ప్రతినిత్యం కృషి చేయాలని తెలిపారు. డాక్టర్ కెప్టెన్ బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఒక క్రమశిక్షణతో పాటు లక్ష్యాన్ని ఏర్పరచుకోవడం చాలా అవసరమని అన్నారు. విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అలరింపచేశాయి,నాటికలు ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..



# టీజేఏ కన్వీనర్ గా రావుల సత్యనారాయణ

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా రావుల సత్యనారాయణను నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఆర్ గౌరీ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. నేటి నుండి ఉమ్మడి జిల్లాలో యూనియన్ కార్యకలాపాలకు నాయకత్వం వహించనున్నట్లు ఆయన జారీ చేసిన నియామక పత్రంలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఉద్యమంలో చాలా సంవత్సరాలుగా రావుల సత్యనారాయణ చురుకుగా పాల్గొంటున్నారనీ తెలిపారు. సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.తనను ఉమ్మడి జిల్లా కన్వీనర్ గా నియమించినందుకు అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఉప్పల లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిజిగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎంఆర్ గౌరీలకు, రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# అంజన్న ఆశీర్వాద యాత్ర కు తరలిరండి...!

## కొండగట్టు వరకు పాదయాత్ర.

## తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.

*తిమ్మాపూర్, ప్రభాత వార్త*

:కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ శనివారం తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శుక్రవారం నాటి సమావేశం లో కోరారు.ఇటీవల జరిగిన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకొని మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను కైవసం చేసుకున్న సందర్బంగా కొండగట్టు అంజన్న కు మొక్కులు అప్పజేప్పే క్రమంలో ఈ పాదయాత్ర ను తలపెట్టినట్లు పేర్కొన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ పై మొదటిసారి కాషాయపు జెండా ఎగిరేలా సహకరించిన అంజన్న భక్తులకు, హిందుత్వ వాదులకు సేవచేసే భాగ్యం కల్పించిన ఆ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.పాదయాత్ర లో పాల్గొనేవారంతా శనివారం ఉదయం 6:30 గం.లకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు చేరుకొని, అల్పాహారం ముగించుకొని బండి సంజయ్ తో పాదయాత్ర లో పాల్గొనాలని సూచించారు.హనుమాన్ భక్తులు, హిందుత్వ వాదులు,ధర్మాన్ని నమ్ముకున్నవారు, బీజేపీ కార్యకర్తలు తదితర వర్గాల ప్రజలంతా తప్పకుండా హాజరై ఆశీర్వాద యాత్ర ను విజయవంతం చేయాలని కోరారు.

# మహాత్మానగర్ లో ఇఫ్తార్ విందు...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

రంజాన్ పండుగ సందర్బంగా ముస్లిం సోదరులకు తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ లోని మసీదులో బిఆర్ ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చెర్మెన్ పాశం అశోక్ రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షులు అడిచెర్ల సత్యనారాయణ , జక్కని రవీందర్, ఎడ్ల అంజిరెడ్డి గారు,మశెట్టి శివకృష్ణ , గూడ తిరుపతి , బొబ్బిలి అఖిల్ , మైనారిటీ సోదరులు అక్బర్, జావిడ్, నజీర్, నౌమాన్, జానీ , నవిద్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి లను సన్మానించడం జరిగింది.



# కమలాపూర్ గ్రామంలో సీఈఓ శేషాద్రి పర్యటన..

## ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలి..

కమలాపూర్: ప్రభాత వార్త.

హనుమకొండ జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. శేషాద్రి శుక్రవారం ఫ్రైడే డ్రైడేలో భాగంగా కమలాపూర్ గ్రామాన్ని పరిశీలించారు. సీఈఓ మొదట మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించి ఉపాధి హామీ సిబ్బందితో మండలంలో పని కోరిన కూలీలందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని, ప్రతి గ్రామంలో కనీసం 100 నుండి 200 మంది వరకు కూలీలకు పని కల్పించాలని కోరడం జరిగింది. ఈ మార్చి నెల మాసంలో కమలాపూర్ మండలానికి నిర్దేశించినటువంటి ఇరవై ఒక్క వెయ్యి పని దినాలు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మార్క మొగిలి గృహ పరిసరాలను పరిశీలించారు. ఈ గృహావరణలో వివిధ వస్తువులలో నీరు నిల్వ ఉన్న వాటిని ఖాళీ చేయించి, ఎక్కువ కాలం డ్రమ్ములలో టబ్బులలో, గ్రహ పరిసరాలలో నీరు నిల్వ ఉన్నచో దోమల అధికంగా చేరి, వాటి వలన మనకు అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అదేవిధంగా నీరు డ్రమ్ములలో ఎక్కువ రోజులు ఉండటం వలన పాకూరు వచ్చి, అటువంటి నీటిని వాడడం వలన డయేరియా మొదలైన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ గృహ పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, అదేవిధంగా మన ఇంట్లోని చెత్తాచెదారం డ్రైనేజీలలో వేయకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది. తదనంతరము ఇందిరమ్మ గృహాలను పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరితగతిన ఇందిరమ్మ గృహాలు పూర్తిచేసుకుని ఉగాది లోపు గృహప్రవేశం చేసుకోవాలని, అనుమతి పొందిన లబ్ధిదారులు త్వరగా గృహాలు పూర్తి చేసినచో, రెండో విడతలో కమలాపూర్ మండలానికి ఎక్కువ మొత్తంలో ఇందిరమ్మ గృహాలు లభించే అవకాశం ఉందని తెలియపరచడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె.బాబు, కార్యాలయ సూపరిండెంట్ కరణ్ సింగ్ ,కమలాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# హుజూరాబాద్ వార్త

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో కవయిత్రి మొల్లమాంబ 586 వ జయంతి వేడుకలు మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు మందారపు నరేష్



ఆధ్వర్యములో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శాలివహానులంత ఆమె చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆ సంఘం అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ ఆనాటి కాలములో మొల్లమాంబ సమాజానికి చేసిన సేవలు కొనియాడారు........ వార్డు సభ్యులకు సన్మానం.......ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల లో గెలిచిన వివిధ గ్రామాల శాలివాహన వార్డు సభ్యులను మండల శాలివాహన కులస్థులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు, కొలిశెట్టి మొండయ్య, కొలిశెట్టి అశోక్, చిలువేరు విజయ్, శ్రీనివాస్, మహేష్ ,వివిధ గ్రామాల శాలివాహన కులస్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ క్లీన్ చేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 4వ వార్డు సందర్శనలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కొత్తపల్లిలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికుల వద్దకు వెళ్ళి వారి యోగక్షేమాలు తీసుకుని మా నానమ్మ తాతల నుండి మాది మున్సిపల్ కార్మికుల కుటుంబం అని నేను మీలో ఒకన్ని మీ సమస్యలు ఏవీ ఉన్న నాకు చెప్పండి అంటూ సిబ్బంది చేతిలో ఉన్న పార తీసుకొని డ్రైనేజీ క్లీన్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం 4వ,5వ,20వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావిద్ స్థానిక కౌన్సిలర్లు పోల్నేనీ అజయ్ రావు, యాట్ల సునీత అశోక్, గుర్రం కావ్య పరుశురామ్ లతో కలిసి సందర్శించారు. వార్డులలో ప్రధాన సమస్యగా ఉన్న మెర్జ్ విలేజ్ అయినటువంటి కొత్తపల్లిలో అమృత్ స్కీం ద్వారా ఏర్పాటు చేస్తున్న నల్ల కలెక్షన్లు కొన్ని గృహాలకు రావడం లేదనీ మీరు చొరవ తీసుకొని ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ వచ్చేలా చూడాలని స్థానిక వార్డు ప్రజలు చైర్మన్ కు తెలుపగా ఆయన సానుకూలంగా స్పందించిన వార్డులోని ప్రతి గృహానికి నల్ల కలెక్షన్ ఉండేలా చూడాలని ఏఈని ఆదేశించారు. ఈ సందర్భంగా వార్డులోని పలువురు చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ని మర్యాదపూర్వకంగా వారి గృహాలకు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. వార్డులలో కొందరు డ్రైన్ సమస్య ఉందని సిసి రోడ్డు కావాలని చైర్మన్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ ,ఏఈ వికాస్, శ్రీకాంత్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఫిషరీస్ చైర్మన్ కు ఎమ్మెల్యే పరామర్శ.

వీణ వంక, ప్రభాత వార్త:

వీణ వంక మండలకేంద్రానికి చెందిన రాష్ట్ర మాజీ ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్ తల్లి వీరమ్మ నాలుగు రోజుల క్రితం అనారోగ్యం తో మరణించగా



తమ నాయకుల ద్వారా సమాచారమందుకొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్ర వారం మృతురాలి ఇంటి కి చేరుకొని మాజీ చైర్మన్ తో పాటు కుటుంబ సభ్యుల ను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపాడు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్ తో పాటుస్థానిక నేతలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ వద్దని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయాలని ప్రజా సంఘాల డిమాండ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, సిర్సపల్లి ప్రాంతంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసినికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మున్సిపల్ పాలకమండలి అత్యవసరంగా సమావేశమై, యార్డ్‌కు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని వారు కోరారు. గతంలో హనుమకొండ జిల్లా మడికొండలో ఏర్పాటు చేయాలనుకున్న డంపింగ్ యార్డ్‌ను అక్కడి ప్రజల తీవ్ర వ్యతిరేకత దృష్ట్యా ప్రభుత్వం హుజురాబాద్ ప్రాంతానికి తరలించాలని చూడటం సరికాదని వారు పేర్కొన్నారు. జనవాసాల మధ్య, వ్యవసాయ భూములకు దగ్గరగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే భూములు నిస్సారమై, హుజురాబాద్ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త కుప్పల వల్ల భయంకరమైన వ్యాధులు ప్రబలి, స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే టెండర్ల ప్రక్రియను నిలిపివేయాలని, ప్రజల ఆరోగ్యం, రైతుల ప్రయోజనాల దృష్ట్యా మున్సిపల్ పాలకమండలి గట్టి నిర్ణయం తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, గూడూరు స్వామి రెడ్డి, మచ్చ సమ్మిరెడ్డి, తునికి సమ్మయ్య, మట్టెడ ప్రకాష్, సహదేవ్, భద్రయ్య, బిక్షపతి, సతీష్, స్వామి, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మెమోరాండం అందజేసిన సిఐటియు...

### -- 17న ఛలో హైదరాబాద్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పిఏ శివరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ నెల 16 నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు డిమాండ్ చేశారు. గత ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను సవరించి, కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, కేటగిరీల వారీగానే పనులు చేయించాలని, మార్చి 2న ఇచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకుని, ప్రభుత్వమే నేరుగా బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు రూ. 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని కోరారు. గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల 10వ తేదీలోపు వేతనాలు అందజేయాలని అన్నట్టు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మారుతున్నా పంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రజాపాలన, 99 రోజుల ప్రణాళిక అంటూ ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వం, కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడంలో ఉన్న శ్రద్ధ వారి సంక్షేమంపై చూపకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను వెంటనే చేర్చాలని, లేనిపక్షంలో మరో సమ్మెకు సిద్ధమని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కదిరే రమేష్, నాయకులు కొంకట చంద్రయ్య, రవీందర్ రావు, బిక్షపతి, సదయ్య, సంపత్, రాజు, శ్రీకాంత్, శ్రావణ్, నవీన్ పాల్గొన్నారు.



# పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### మండలంలో 5 పరీక్ష కేంద్రాల ఏర్పాటు..

### 928 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు : ఎంఈఓ రాజయ్య

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**సుల్తానాబాద్ మండలంలో నిర్వహించనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి (ఎంఈఓ) ఆరేపల్లి రాజయ్య తెలిపారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు.మండలంలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్, ఆల్ఫోర్స్ హైస్కూల్‌తో పాటు గర్రెపల్లిలోని టీఎస్ఎంఎస్ పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రాల్లో మండలంలోని ప్రభుత్వ, రెసిడెన్షియల్, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మొత్తం 928 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,



ఇందులో బాలికలు 423 మంది, బాలురు 505 మంది ఉన్నారని వెల్లడించారు. పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 54 మంది ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించినట్లు చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ రాజయ్య తెలిపారు.

# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి

### శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య అధ్యక్షతన జరిగిన నూతన పాలకవర్గ తొలి సర్వసభ్య సమావేశానికి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికారు. నూతన పాలకవర్గ సభ్యులందరూ శాసనసభ్యులను సత్కరించగా,



ఆయన కూడా సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డులను సుందరంగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్తాన్ నజ్ నయ్యర్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## రాష్ట్రంలో జిల్లా ఆసుపత్రిని మొదటి స్థానంలో నిలబెట్టారు

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని మొదటి స్థానంలో నిలబెట్టారని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కొనియాడారు. ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆరఎంవో డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి, టి హబ్ ల్యాబ్ టెక్నీషియన్లు అందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లు అందరూ సమయపాలన పాటిస్తూ రోగులకు సకాలంలో ల్యాబ్ రిపోర్ట్స్ అందిస్తూ జిల్లాకు మంచి పేరు తెచ్చారని ప్రశంసించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవోస్) మెడికల్ ఫోరం అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోగ నిర్ధారణ సమయంలో రోగుల వివిధ రకాల నమూనాలు సేకరించేటప్పుడు టెక్నీషియన్లు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలుష్యం బారిన పడకుండా తగు జాగ్రత్తలతో నాణ్యమైన రిపోర్ట్స్ అందించాలని కోరారు. జిల్లా ల్యాబ్ టెక్నీషియన్స్ అధ్యక్షులు ఊర కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధ మధు జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## చీకురాయిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

### సర్పంచ్ ఓదెల శ్రీనివాస్



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** చీకురాయిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ ఓదెల శ్రీనివాస్ అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. శుక్రవారం గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతి ఇల్లు తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ (జీపీ) సిబ్బందితో వీధుల్లో బ్లీచింగ్ చేయించారు. మురికి కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వార్డు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలసాని ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య పాల్గొన్నారు.

## అర్హులందరికీ కార్డులు ఇవ్వాలని మంత్రికి వినతిపత్రం అందజేత



**ఓదెల, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని హైదరాబాదు లోని మినిస్టర్ క్వార్టర్స్ లో శుక్రవారం పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు అల్లం సతీష్ కలిసి వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం పేద కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన లేబర్ కార్డు పథకం అమలులో వెబ్ పోర్టల్ లో లోపాల వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు చాలా మంది కార్మికులు ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నప్పటికీ మొదట రిజిస్ట్రేషన్ చూపించినా, కొంతకాలం తర్వాత వారి వివరాలు డేటాబేస్‌లో కనిపించడం లేదని మంత్రి వివేకు తెలిపారు దీంతో కార్మికులు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ప్రభుత్వం తక్షణమే లేబర్ పోర్టల్‌లో సాంకేతిక లోపాలను సరిచేసి డేటా భద్రత కల్పించడంతో పాటు అర్హులైన వారందరికీ ఉచితంగా లేబర్ కార్డులు అందించాలని అల్లం సతీష్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందజేసి కోరారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ నార్ల కనకమ్మ పోశ్రాజు

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దకల్వల గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ నార్ల కనకమ్మ పోశ్రాజు తెలిపారు. పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా శుక్రవారం గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ వీధుల్లో డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇదే క్రమంలో అంబేద్కర్ నగర్ 10వ వార్డులో చాలా కాలంగా లీకేజీ అవుతున్న వాటర్ ట్యాంక్ ట్యాప్‌లను మార్చి, నూతన ట్యాప్‌లను అమర్చారు. దీనివల్ల నీరు వృథా కాకుండా అరికట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్స లక్షి ్మ శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, 10వ వార్డు సభ్యులు నార్ల పద్మ, ఏఎనఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్రచికిత్సలకు కేంద్రంగా మారిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



క్లిష్టమైన శస్త్రచి కిత్సలను విజయ వంతంగా నిర్వహిస్తూ పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య రంగంలో కొత్త మైలు రాళ్లను అధిగమి స్తోంది. ఆసుపత్రిలో ఇటీవల జరిగిన మూడు కీలక శస్త్రచికిత్సల వివరాలను సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ వెల్లడించారు. పెద్దకల్వకు చెందిన 51 సంవత్సరాల మహిళకు గర్భాశయంలోని గడ్డలను, మూత్రాశయానికి ఆనుకుని ఉన్న గడ్డను జాగ్రత్తగా తొలగించారు. అలాగే చందపల్లికి చెందిన 45 సంవత్సరాల మహిళకు ఆర్థ్రోస్కోపిక్ విధానంలో భుజం సుప్రాస్పినేటస్ టెండన్ రిపేర్, రామగుండానికి చెందిన 19 సంవత్సరాల యువతికి మోకాలికి ఆర్థ్రోస్కోపిక్ ఎ.సి.ఎల్ పునర్నిర్మాణ శస్త్రచికిత్సలను వైద్యులు పూర్తి చేశారు. ఈ సర్జరీలలో గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, ఆర్తోపెడిషియన్ డాక్టర్ శశికాంత్, డాక్టర్ వినయ్ కుమార్, జనరల్ సర్జన్ డాక్టర్ విష్ణుచంద్రిక, అనేస్తేషియా వైద్యులు కృష్ణవేణి, స్వాతి, భవానిలతో కూడిన బృందం పాల్గొన్నది. ఈ విజయవంతమైన ఆపరేషన్లకు కారణమైన వైద్య బృందాలను సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ నార్ల కనకమ్మ పోశ్రాజు

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దకల్వల గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ నార్ల కనకమ్మ పోశ్రాజు తెలిపారు. పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా శుక్రవారం గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ వీధుల్లో డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇదే క్రమంలో అంబేద్కర్ నగర్ 10వ వార్డులో చాలా కాలంగా లీకేజీ అవుతున్న వాటర్ ట్యాంక్ ట్యాప్‌లను మార్చి, నూతన ట్యాప్‌లను అమర్చారు. దీనివల్ల నీరు వృథా కాకుండా అరికట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్స లక్ష్మి శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, 10వ వార్డు సభ్యులు నార్ల పద్మ, ఏఎనఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు

**జూలపల్లి, ప్రభాతవార్త:**జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే నిర్వహిస్తూ ప్రజలకు మురికి నీరు నిలువ ఉన్న ప్రదేశాలను శుభ్రపరచుకొనుటకు, ప్లాస్టిక్ వస్తువులలో నిలువ ఉన్న నీరు అలాగే పాత కుండలలో, తొట్టిలలో, గోలాలలో ఉన్న నీరు పడబోస్తూ, దాని ద్వారా వచ్చే వ్యాధుల బారిన పడతారని సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమరాజి మమత, వార్డు సభ్యులు నిట్టు అంజయ్య, పబ్బాల శంకరయ్య, చిప్ప అరుణ్ కుమార్, శేరి నర్సింగం, టెక్కం అరుణ, అంగన్వాడి టీచర్ సత్యవతి, ఏఎన్ఎం కరుణ, ఆశా కార్యకర్తలు వనజ, శ్యామల, మహిళా సంఘాల సి ఏ పద్మ, నాయకులు రాజకుమార్, టెక్కం రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిజిటల్ లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ మధు సూదన్**

మల్యాల /ప్రభాతవార్త



మార్చి 9 నుంచి 15 వరకు డిజిటల్ చెల్లింపుల అవగాహన వారోత్సవాల సందర్భంగా మల్యాల మండల పరిధిలోని మానాల గ్రామంలో శనివారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ మాట్లాడుతూ, రోజు రోజుకూ వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సాంకేతికతను అందిపుచ్చుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోవు రోజుల్లో నగదు రహిత, క్యూ ఆర్ కోడ్, డిజిటల్ లావాదేవీల ద్వారానే చెల్లింపులు ఉంటాయన్నారు, ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ వాటి పట్ల కలిగి ఉండాలని, ఎవరికైనా డిజిటల్ చెల్లింపులు చేసే ముందు ఒకటికి రెండు సార్లు సరి చూసుకుని చేయాలని సూచించారు. గూగుల్ పే, పేటిఎం వంటి సేవల ద్వారా కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు ఎవరూ స్పందించవద్దని, ఎటువంటి లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. ఒకవేళ పొరపాటున ఎవరైనా సైబర్ మోసాల ద్వారా డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. యూబీఐ మల్యాల శాఖ మేనేజర్ పాష, ఎపీఓ శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉన్నప్పుడే ఆర్థికాభివృద్ధి సాధించడం సాధ్యమవుతుందని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, అర్హులైన వారందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యురాలు తడగొండ సునంద ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం నమోదు చేయించుకాగా, దురదృష్టవశాత్తు ఇటీవల మరణించగా, పథకం ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల భీమా చెక్కుని నామీనిగా ఉన్న తన కుమారుడు విజేందర్ కు అందజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచి పాపారావు, సెర్ప్ సిసి మల్లేశం, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు రమేష్, వెంకటేష్, విజయ్, పాల్గొన్నారు

## చొప్పదండి వార్త

## చెస్ బోర్డుల వితరణ

రామడుగు ప్రభాతవార్త :



రామడుగు మండలంలో గల 32 ప్రభుత్వ పాఠశాలలకు ఎన్ ఆర్ ఐ ముసుగు శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రతి పాఠశాలలో చదువుతున్న ప్రతి 20 మందికి ఒక్క చెస్ బోర్డు చొప్పున 106 చెస్ బోర్డులను స్థానిక రామడుగులోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో వివిధ పాఠశాలల నుండి వచ్చినటువంటి ఉపాధ్యాయులకు చెస్ బోర్డులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి రంగనాథ శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లు, మేదోసంపత్తి , ఆత్మవిశ్వాసం, సరియైన నిర్ణయాలు తీసుకోవడం, మంచి భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశాలు పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ ముందు వరుసలో ఉండేలా, తీర్చిదిద్దేందుకు చెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో చెస్ బోర్డులు పంపిణీ చేస్తున్నామని తెలియజెశారు . సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ రూపా రాణి , కే సురేష్ చెస్ నెట్వర్క్ ప్రోగ్రాం మేనేజర్, విద్యాసాగర్ రామడుగు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పది విద్యార్థులు విజయాలను సాధించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో రాణించి విజయాలను సాధించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు నేటి నుండి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు భయం లేకుండా పరీక్షలను నిర్భయంగా రాయాలని విద్యార్థులకు సూచించారు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను నెరవేర్చాలని విద్యార్థులను కోరారు నియోజకవర్గంలోని ఉన్న పదవ తరగతి విద్యార్థులందరూ మంచి మార్కులతో విజయాలను సాధించాలని కోరారు

## ఉపాధి హామీ పనులను సందర్శించిన ఎంపీడీవో

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఎంపీడీవో వేణుగోపాలరావు సందర్శించారు. ఈ మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా. గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు నర్సరీ సందర్శించి మొక్కల షిఫ్టింగ్ గ్రేడింగ్ గురించి కూలీలకు సలహాలు, సూచనలు ఇచ్చారు, అనంతరము వర్క్ సైట్ సందర్శించి కూలీలకు మజ్జిగ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు అందించి ఉపాధి హామీ పథకం అనేది అక్షయ పాత్ర వంటిదని ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు, వార్డు సభ్యులు కోలపురి మమత, కార్యదర్శి త్రిదండపాణి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ జగదీష్ ,గజ్జెల అశోక్, మొగిలి తదితరులు పాల్గొన్నారు

## పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం లో శనివారం విద్యుత్తు నెలవారి నిర్వహణ మరమ్మతులు చేపట్టనున్నందున పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని మల్యాల, రామన్నపేట విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్లు దూస దయానంద్, ఆకునూరి శ్రీనివాస్ వేర్వేరు ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా మల్యాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మల్యాల, ముచ్చంపేట, రాజారం, నూకపల్లి, మల్యాల క్రాస్ రోడ్, తక్కలపల్లి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని తకలపల్లి మేడమ్ పల్లి మానాల లో మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 5:30 వరకు, రాంపూర్ విద్యుత్ ఉపకేంద్రం లో కొత్త పవర్ ట్రాన్స్ఫార్మర్ ఎలక్షన్ పనులు చేపడుతున్నందున రాంపూర్, ఓబులాపూర్ వడ్డెర కాలనీ, మద్దుట్ల, పోతారం ,రామన్నపేట, నూక పల్లి, గొర్రెగుండం గ్రామాలలో మధ్యాహ్నా 12 నుండి 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని కోరారు,

## ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటును అడ్డుకున్న అంగన్వాడీలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యంపేట సెక్టార్ పరిధి లో గల తక్కలపల్లి లో శుక్రవారం అధికారులు ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటును అంగన్వాడి టీచర్లు అడ్డుకున్నారు, దీనివలన అంగన్వాడి పూర్తిగా బలహీనమై పోతుందని, ప్రీ ప్రైమరీ స్కూలు ఏర్పాటు చేయవద్దని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, అంగన్వాడి వ్యవస్థను దెబ్బ తీసే విధంగా ఉన్న ప్రీ ప్రైమరీ స్కూల్ల ఏర్పాటును విరమించుకోవాలని, లేకుంటే ధర్నాలు సమ్మె లు చేయక తప్పదని ఈ సందర్భంగా వారు అన్నారు, సమాచారం అందు కున్న మల్యాల ఎంఈఓ జయసింహారావు స్థానిక సర్పంచ్ లత లతో మల్యాల అంగన్వాడి ప్రాజెక్టు, జిల్లా నాయకులు కూడా పాఠశాలకు చేరుకొని చర్చించారు, ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు వల అంగన్వాడి సేవలకు నిర్వీర్యం అవుతుంటే తాము సహించేది లేదని ఈ సందర్భంగా అంగన్వాడి నాయకులు అన్నారు, పాజెక్టు నాయకులు సులోచన తో పాటు పలువురు సంఘం నాయకులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతి విద్యార్థి పరీక్ష హాజరుకు టీచర్లకు దత్తత

**మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు**

మల్యాల /ప్రభాతవార్త



నేటి నుండి పదవ తరగతి విద్యార్థులకు జరగనున్న పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లను చేసినట్లు మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు తెలిపారు, శనివారం ఆయన మాట్లాడుతూ, ప్రతి పరీక్ష మధ్య గ్యాప్ ఉన్నందున విద్యార్థి క్రమం తప్పకుండా హాజరయ్యేందుకుగాను ఆయా పాఠశాలల టెన్త్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయుల కు దత్తత బాధ్యత అప్పగించినట్లు, ఈ క్రమంలో ఆయా టీచర్లు పరీక్ష కు విద్యార్థి హాజరయ్యేందుకు ఎప్పటికప్పుడు సంబంధిత విద్యార్థి వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు, అంతేకాకుండా పరీక్ష లేని రోజు కూడా ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తామన్నారు, మండల వ్యాప్తంగా 712 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, మల్యాల జెడ్పి బాలుర రామన్నపేట జెడ్పి హైస్కూల్ తాటి పెల్లి గురుకుల పాఠశాలలో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్ష కేంద్రంలో సెల్ఫోన్లకు ఇన్విజిలేటర్లతో పాటు ఆరోగ్య సిబ్బంది అధికారులకు కూడా అనుమతి లేదని, పరీక్ష పత్రాలను సీసీ కెమెరా పర్యవేక్షణలో ఓపెన్ చేస్తారని తెలిపారు, హాల్ టికెట్లు కూడా అన్ని పాఠశాల విద్యార్థులకు అందజేయగా, శనివారం రోజు కూడా ఆన్లైన్ లేదా వాట్సాప్ ద్వారా కూడా పొందుటకు అవకాశం ఉందని, పరీక్షలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు,

## స్పెల్లింగ్ బీ జాతీయస్థాయి పోటీలకు 'సరస్వతి' విద్యార్థి

రామడుగు, ప్రభాతవార్త :



జాతీయ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీలకు రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ స్టూడెంట్ ఉప్పు అన్విత ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిజామాబాద్లో నిర్వహించిన జోనల్ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీల్లో అన్విత తృతీయస్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన సూచించారు. అనంతరం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అన్వితను విశ్వం ఎడ్యుటెక్ జోనల్ హెడ్ వినాయక్, ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ దైవాల వేణుకుమార్, స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ అభినందించారు.

## అంజన్న ఆశీర్వాద యా ను విజయవంతం చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ ్మనారాయణ పిలుపునిచ్చారు శనివారం ఉదయం ఏడు గంటలకు కరీంనగర్ లోని శ్రీ శ్రీ మహాశక్తి ఆలయం నుండి పాదయాత్ర ద్వారా కొండగట్టుకు బయలుదేరుతాడు అని తెలిపారు సాయంత్రం ఐదు గంటలకు కొండగట్టు అంజన్న స్వామికి మొక్కులు అప్పజెప్తాడు ఆశీర్వాద యాత్రకు పార్టీ నాయకులు అభిమానులు ప్రజా ప్రతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని కోరారు

# ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి

చందుర్తి ప్రభాతవార్త:



రైతులు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు పొందాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు, చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో ఆత్మ ( అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చిలుక మల్లీశ్వరి అంజిబాబు అధ్యక్షతన రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు, ఈ సందర్భంగా చైర్మన్ చేలుకల తిరుపతి మాట్లాడుతూ భూసార ఫలితాల ఆధారంగా రైతుల పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలన్నారు,ఆయిల్ ఫామ్ సాగు,ప్రకృతి వ్యవసాయం, కూరగాయల సాగు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బాణాల లావణ్య రవీందర్ రెడ్డి,మండల వ్యవ సాయ అధికారి దుర్గరాజు, జిల్లెల్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ మధుకర్, ఏఈఓ ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బత్తిని లావణ్య గారు మరియు కమిటీ సభ్యులు తార గారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు రాయడానికి పరీక్ష ప్యాడ్లు పౌచులు పెన్నులు విద్యార్థులకు బహుకరించారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీయొక్క భవిష్యత్తు మీ తల్లిదండ్రులకు ఉపయోగపడాలని కోరుకుంటూ చదువుకొని మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తేవాలని మరియు మీ కుటుంబంలో ఒక వ్యక్తి విద్యావంతుడు గుణవంతుడు లేదా మంచి ఉద్యోగం పొందాలంటే మీరు తప్పకుండా పరీక్షల్లో ఉత్తమ మార్కులు తెచ్చుకుని మీ యొక్క తల్లిదండ్రుల పేర్లు మరియు ప్రధానోపాధ్యాయుల పేర్లను మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగుల శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## బండపల్లిలో ఆరోగ్య లక్ష్మీ కమిటీ సమావేశం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి అంగన్వాడి అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు, గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను, గర్భవతులు, బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని గర్భవతు బాలింతలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి, ఎండి, అజీమ్, అన్వర్,ఆశ కార్యకర్త వసంత బాలింత మ్యాకల సుప్రజ,టి హెచ్ ఆర్ పిల్లల తల్లులు ప్రీస్కూల్ పిల్లల తల్లులు మహిళా సంఘం సభ్యులు అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక న్యాత పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్ మధు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో గత కొద్ది రోజులుగా 9 మరియు 10వ వార్డులలో త్రాగునీటి సమస్య ఉంది అని అనగానే స్పందించిన సర్పంచ్ గత కొద్ది రోజులుగా బోర్ ఉండి కూడా మోటారు లేకపోవడం వల్ల నూతన బోరు మోటర్ను అమర్చారు హన్మాజీ పేట్ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అనిన్నారు గ్రామంలో ఏసమస్య వున్నా గ్రామపంచాయితీ పాలకవర్గం కు తెలియజేయండి అనిన్నారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ జంకే మధు మరియు ఉపసర్పచ్ శంకరవ్వ మరియు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ

-డిఆర్డిఏ పిడి ఎం గీత

ప్రభాతవార్త కోనరావుపేట:



మహిళలు అదనపు ఆదాయం జీవనోపాధి కోసం మహిళా సమాఖ్య ద్వారా పెరటి కోళ్లను పంపిణీ చేసినట్టుడి ఆర్డి ఏ పిడి ఎం గీత అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో స్వశక్తి మహిళలకు పెరటి కోళ్లను పెంచుకొని జీవన ఉపాధి పొందే విధంగా ఈ కార్యక్రమం చేప ప్రభుత్వం చేపట్టిందని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని దీంతో అదనపు ఆదాయం పొందవచ్చుని మహిళల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశీరాం ఏపీఎంరాజేష్ ఐకెపి సిసిలు వీఒలు స్వశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

చందుర్తి ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు, చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన సాయి కిరణ్ సమకూర్చిన ప్యాడ్లు పెన్నులను మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి శుక్రవారం విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు నాయకులు దూది శ్రీనివాస్ రెడ్డి, మ్యాకల పర్శరాములు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత సమరస్యానికి ప్రతిక రంజాన్ పర్వదినం

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మత సమరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుపవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష సందర్భంగా ముస్లిం సోదరుల కోసం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత,మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణంలో ఖిలగడ్డ కమ్యూనిటీ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఖర్జూరం,ఫలహారాలు తినిపించి దీక్షను విరమింప చేసి,ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఎమ్మార్వో రామ్మోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు లియాఖత్ అలీ మోసిన్ ,నాయకులు అడువల లక్ష్మణ్,కౌన్సిలర్ లు,పట్టణనాయకులు,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యువతి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన కనికరపు శ్రీనివాస్ తండ్రి రాజనర్సు, వయసు 50 సంవత్సరాలు, మేదరి కులస్తుడు, కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో తన కుమార్తె ఇంట్లో నుండి వెళ్లిపోయిందని ఫిర్యాదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తన కుమార్తె కనికరపు పావని (23), మేదరి కులస్తురాలు, 12వ తేదీ రాత్రి సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీనితో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ఇళ్లల్లో, అలాగే తెలిసిన బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. ఫిర్యాదుదారుడు మరియు వారి బంధువులు చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా వెతికినా ఆమె కనిపించలేదని తెలిపారు. ఇంటి నుండి వెళ్లేటప్పుడు కనికరపు పావని ఎరుపు రంగు పంజాబీ డ్రెస్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఎత్తు సుమారు 5 అడుగులు 7 అంగుళాలు ఉండి, చామన చాయ రంగులో ఉన్నది.ఆమె ఆచూకీ తెలిసిన వారు దయచేసి క్రింది మొబైల్ నెంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలో కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాశాలివాహన సంఘం సభ్యులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొల్లమాంబ దేశం గర్వించదగ్గ మహిళ అని, భావితరాలకు స్ఫూర్తినిచ్చే మహనీయురాలని పేర్కొన్నారు. తెలుగు భాషలో మొట్టమొదటి మహిళా కవయిత్రిగా రామాయణాన్ని రచించి ప్రత్యేక గుర్తింపు పొందిన మొల్లమాంబ సాహిత్య సేవలను కొనియాడారు. అలాగే ఆమె జీవిత విశేషాలను వివరించి, ఆమె ఆదర్శాలను యువత అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు వంగపల్లి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు వంగపల్లి రాము, ఉపసర్పంచ్ శేఖర్, దేవరాజు, పోతుకంటి లింగం, భూమలింగం, ఇద్దగిరి రవి, దుర్గయ్య, నారాయణ, కనకయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘానికి ఆర్థిక భరోసాగా సోలార్ ప్రాజెక్టు

### ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సోలార్ ప్రాజెక్టు రోజు 5,500 యూనిట్ల ఉత్పత్తి



**మంథని ప్రభాతవార్త:**సహకార సంఘాల బలోపేతానికి ఆర్థిక పరిపుష్టినీ పెంపొందించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహ కారంతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు ద్వారా సహకార సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కానున్నాయి. పెద్దపల్లి జిల్లాలో 4 ప్రాంతాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేయగా దానిలో మంథని పి ఎ సి ఎస్ పరిధిలో గుంజపడుగు గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ నిర్మాణం తుది దశకు చేరుకుంది. రూ. 3.80 కోట్ల తో నిర్మాణం అవుతున్న ఈ ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్, జిల్లా సహకార అధికారి చర్యలు తీసుకున్నారు. మంథని లో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం నా బార్డ్ సహకారంతో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ 4 శాతం వడ్డీతో రూ. 3.40 కోట్లు మంథని సొసైటీకి రుణం అందించారు. గుంజపడుగు గ్రామ శివారులో ఏర్పాటు అవుతున్న సోలార్ పవర్ ప్రాజెక్ట్ లో రోజుకు 5,500 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరగనుంది. సోలార్ ప్రాజెక్ట్ లో సోలార్ ప్లేట్స్ బిగింపు తుది దశకు చేరుకుంది. సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ముందు వచ్చిన నిర్మాణ సంస్థ ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తూ నాణ్యతతో కూడిన పనిని చేస్తూ సకాలంలో సోలార్ పవర్ ప్రాజెక్టును సహకార సంఘానికి అందించడానికి వారు కృషి చేస్తున్నారు. నిర్మాణ సంస్థ సకాలంలో సహకార సంఘానికి సోలార్ ప్రాజెక్టును అప్పగించిన తర్వాత ఏడు సంవత్సరాలు మెయింటెనెన్స్ కూడా ఈ నిర్మాణ సంస్థనే చేపట్టవలసి ఉంటుంది. కాగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టీజీ రెడ్కో ద్వారా ఈ ప్రాజెక్ట్ అమలు జరుగుతుంది. ఎన్ పీ డీ సీ ఎల్ ఒప్పందం ప్రకారం విద్యుత్ కొనుగోలు ప్రక్రియ జరుగుతుంది. ఈ మార్చి చివరికల్లా పనులు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ సోలార్ ప్రాజెక్ట్ వల్ల సంవత్సరానికి సుమారు రూ.40 నుంచి 50 లక్షల ఆదాయం సహకార సంఘానికి చేకూరనున్నది. తద్వారా సంఘం మరింత ఆర్థికంగా బల పడుతుంది. ఈ సోలార్ పవర్ ప్రాజెక్టు ద్వారా ఒక మేఘావాట్ విద్యుత్తును ఉత్పత్తి చేసే అవకాశం ఉంది

### సోలార్ పవర్ ప్రాజెక్టు ద్వారా సొసైటీకి ఆర్థిక భరోసా
### సీఈవో మామిడాల అశోక్



మంథని సహకార సంఘం ఆధ్వర్యంలో గుంజపడుగు గ్రామ శివారులో నిర్మాణం అవుతున్న సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ ద్వారా సొసైటీ ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయని మంథని సహకార సంఘం సీఈఓ మామిడాల అశోక్ తెలిపారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంథని సొసైటీ పరిధిలో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్రాజెక్టు ద్వారా ప్రతిరోజు 5,500 యూనిట్లు ఉత్పత్తి అవుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా సహకార అధికారి ఇక్కడ పవర్ ప్లాంట్ ఏర్పాటు తో పాటు నిర్మాణ సమయంలో వారు ప్రత్యేక పర్యవేక్షణ చేశారన్నారు. ఇక్కడ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా లభించే ఆదాయం సంఘం ఖాతాలో జమవుతుందని ఆయన తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో మంథని, రాఘవాపూర్, కాల్వ శ్రీరాంపూర్ , నంది మేడారం లో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు మార్చి నెల చివరి కల్లా గుంజపడుగు గ్రామ శివారులో నిర్మాణం అవుతున్న సోలార్ పవర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. నిర్మాణ సంస్థ వారు నిర్దేశించిన సమయానికి పవర్ ప్లాంట్ అందించడానికి సిద్ధంగా ఉన్నారని వారు పవర్ ప్లాంట్ ఏర్పాటులో చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.




## నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

రామగిరి ప్రభాతవార్త



గ్రామాల సమగ్ర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమనీ, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ అన్నారు. శుక్రవారం రామగిరి మండలం జల్లారం (సింగిరెడ్డి పల్లె) నూతన గ్రామపంచాయతీకీ మంజూరైన 20 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ తాండ్ర యమునా శ్రీనివాస్, ఉపసర్పంచ్ గాధ వేణ రమేష్, మరియు వార్డు సభ్యుల తో కలిసి ఆయన పనులనుప్రారంభించారు. మంథని నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలోముందుకెళ్తుందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో గ్రామస్తులు కూడా భాగస్వాములై నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు మరిన్ని ప్రజా ప్రయోజన కార్యక్రమాలను తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి ఎల్లే రామ్మూర్తి, చందనాపూర్ సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్, రామగిరి మండల కన్వీనర్ మహేశ్వరావు, మాజీ ఎంపిటిసి ఏలువాక ఓదెలు, యూత్ అధ్యక్షులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




**మంథని రూరల్ ప్రభాతవార్త ;** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం మంథని పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంథని డివిజన్ ఇన్చార్జి బోనాల రవీందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడిగా బొబ్బల ఉమాపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శంకరయ్య, కోశాధికారిగా మంథని రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా ఆలే రవీందర్, అఖిల్, శ్రీనివాస్, శ్రీవాణి, కార్యదర్శులుగా శ్రీధర్, రమేష్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, విఎన్ రాణి, ఎన్నికయ్యారు. ఎన్నికైన వారందరూ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముసుకుల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటు అయిన కార్యవర్గం మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరి చేరవు

రామగిరి ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరి చేరవని నాగ పెల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్యసుధాకర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామగిరి మండలం నాగపల్లి గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య మాట్లాడుతూ ప్రజలు ఇంటి ఆవరణంలో దోమలు వృద్ధి చెందకుండా నీటి తొట్టీలు, కూలర్లను శుభ్రం చేయాలని, పనికిరాని వస్తువులు, చెత్తాచెదారం, కొబ్బరి బోండాలను బయట పడవేయకుండా చెత్త బుట్టల వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని సూచించారు. గ్రామ ప్రజలంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా సహకరించాలని దీంతో ఆరోగ్యంగా ఉంటామని సూచించారు.

## ఇంకుడు గుంత పనులను పరిశీలించిన ఎంపిడిఓ

**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ లో జరుగుతున్న ఇంకుడు గుంత పనులను శుక్రవారం ఎంపిడిఓ బద్రి శైలజరాణి పరిశీలించారు. రాంనగర్ లో మురికి కాలువ కు ఆఖరు లో ఇంకుడు గుంత నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు ఈ పనులను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, పిఆర్ ఏఈ వరలక్ష్మి, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డు సభ్యులు పున్నం మణితేజ, తదితరులు పాల్గొన్నారు.

## పెరుగు సతీష్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ప్రభాతవార్త:**మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పెరుగు సతీష్ ఇటీవల ఆత్మ హత్య చేసుకొని మరణించగా శుక్రవారం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగడ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్,ముసుకుల సహేంద రెడ్డి, కౌన్సిలర్ వంశీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అంగన్వాడి పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

– కన్నాల సర్పంచ్ గట్టయ్య యాదవ్



**మంథని రూరల్ ప్రభాతవార్త ;** అంగన్వాడి పాఠశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు సర్పంచ్ లను చైర్మన్ గా నియమించడం అభినందనీయమని అన్నారు. అనంతరం బాలమృతం ప్యాకెట్లు కోడిగుడ్లు పిల్లల తల్లులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి ్ర ఉపసర్పంచ్ గాదె దివ్య వార్డు సభ్యులు ముస్కుల కృష్ణవేణి , వంగల కీర్తన కావాటి రజిత పరుషవేన అనిల్, చిదురాల సురేందర్ రెడ్డి ,ఆశ వర్కర్ పుష్ప, గ్రూపు సభ్యురాలు స్వప్న , సంజీవరెడ్డి,సందీప్, పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మండల విద్యాధికారి ఎన్. హరి ప్రసాద్

**ముత్తారం, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాధికారి ఎన్. హరి ప్రసాద్ ఆదేశించారు. ముత్తారం మండలంలోని దర్యాపూర్ టీజీఎంఎస్ పరీక్షా కేంద్రంలో 233 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 14, 18, 23, 28 తేదీలతో పాటు ఏప్రిల్ 2, 7, 13, 15 తేదీల్లో పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 8.45 గంటలకే చేరుకోవాలని, 9.35 గంటల తర్వాత ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లతో పాటు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించమని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. ఇన్విజిలేటర్లు, నిర్వాహకులు పరీక్షా నిర్వహణలో అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఒక్కో పరీక్ష అనంతరం విద్యార్థులు మరుసటి పరీక్ష కోసం పాఠశాలల్లో సంసిద్ధులయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

## మచ్చుపేటలో గాలికుంటు టీకాలు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో పశువులకు పశువైద్య అధికారి డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో గాలికుంట నివారణ టీకాలు ఇచ్చారు. సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై టీకాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశువులకు ప్రాణాంతకమైన గాలికుంటు వ్యాధి సోకకుండా ఉండేందుకు ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. వ్యాధి సోకిన తర్వాత ఇబ్బంది పడటం కంటే, ముందస్తుగా రక్షణ చర్యలు చేపట్టడమే ఉత్తమమని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు సారయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు గొల్లపల్లి మండల కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ చెరుకు రాజన్న తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 403 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 230 మంది విద్యార్థులు, జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 173 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందుకు



మొత్తం 22 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారు. విద్యార్థులకు త్రాగు నీటీతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ తెలిపారు. పరీక్షలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# గృహాలపై ఉన్న విద్యుత్ తీగల తొలగింపు

## హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**గొల్లపల్లి, ప్రభాతవార్త:** గత కొంతకాలంగా గృహాల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించడంతో దట్నూర్ గ్రామస్తులు ఎస్సీ, ఎస్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిల్వకోడూరు విద్యుత్ సబ్ స్టేషన్ సెక్షన్ పరిధిలోని దట్నూర్ గ్రామంలో గృహా ల మీదుగా వెళ్లే విద్యుత్ తీగలను మార్చేందుకు సుమారు రూ.5 లక్షల అంచనా వ్యయంతో పనులు మంజూరు చేసి విజయవంతంగా పూర్తి చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించడంతో గ్రామ ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిందని గ్రామస్తులు తెలిపారు. గృహాలపై నుంచి వెళ్లే విద్యుత్ తీగలను తొలగించి మార్పులు చేయడం వల్ల ప్రమాదాల అవకాశాలు తగ్గాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిల్వకోడూరు ఏఈ రాకేష్ కుమార్, సబ్ ఇంజనీర్ మహేష్, విద్యుత్ శాఖ సిబ్బంది, సర్పంచ్ బెక్కం గంగయ్య, ఉపసర్పంచ్ జక్కుల తిరుపతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కాసారపు భవానిఅరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పౌచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. మంచి విద్యను అందించిన ఉపాధ్యాయులకు, తమపై నమ్మకం పెట్టుకున్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పౌచులు అందించినందుకు విద్యార్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్, ఉపసర్పంచ్



సిరవేణి రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి బొమ్మెళ్ళ నరేష్, డాక్టర్ పిట్టల శ్రీనివాస్, మడ్డి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏఎన్ఎం బుజ్జమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

-ఎంఈఓ వెంకటేశ్వర్లు



**బుగ్గారం ప్రభాతవార్త:** బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మొత్తం 150 మంది బాల బాలికలు పరీక్షలకు హాజరుకానునట్లు పేర్కొన్నారు. సీ ఎస్ గా గాదె శ్రీనివాస్, డివో గా ధీటి రమేష్ వ్యవహరించనున్నట్లు తెలిపారు. బాల బాలికలకు ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. బాల బాలికలు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

# ఉత్తమ మహిళా ఉద్యోగి అవార్డు అందుకున్న అశ్విని

గొల్లపల్లి, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖలలో ఉత్తమంగా సేవలందిస్తున్న మహిళా ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానించారు. ఇందులో భాగంగా గొల్లపల్లి మండల వ్యవసాయ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఈఓ కాసారపు అశ్విని ఉత్తమ మహిళా ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, రాజా గౌడ్ చేతుల మీదుగా అశ్వినిని శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. ఆమె సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. అశ్విని ఈ అవార్డు అందుకోవడంతో గొల్లపల్లి మండల వ్యవసాయ కార్యాలయంలో పనిచేస్తున్న తోటి ఉద్యోగులు ఆమెను అభినందించారు.

# ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ఎస్ఎస్సి పరీక్షలు నేటి నుండి ప్రారంభమవుతాయని, ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తహశీల్దార్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ధర్మపురి మండలంలో మూడు చోట్ల ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగిందని, అట్టి కేంద్రాలకు 100 మీటర్ల పరిధి వరకు కొన్ని ఆంక్షలు వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, రాజారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి విద్యార్థులు పరీక్షలు రాస్తారని, ఆయా కేంద్రాల సమీపంలో బయట వ్యక్తులు గుంపులుగా చేరడం, అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేయడం నిషేధమని అలాగే 100 మీటర్ల పరిధిలోపు ఉన్న జిరాక్స్ సెంటర్ లను తప్పనిసరిగా మూసివేయాలని తెలిపారు. మార్చి 14 న ప్రారంభమై, ఏప్రిల్ 16 వరకు ముగుస్తాయని, ఇట్టి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

# విద్యుదాఘాతంతో మేక మృతి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం గోపయ్యపల్లి గ్రామ రైతు భూమయ్యకు చెందిన మేక విద్యుదాఘాతంలో మృతి చెందింది. ఈ నెల 10న మేతకు వెళ్లిన క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటనపై గురువారం విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తన జీవనాధారమైన మేక మృతి చెందడంతో తనకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు మర్రి భూమయ్య కోరారు.

# పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

ఎండపల్లి ప్రభాతవార్త:



ఎండపల్లి మండల పరిధిలోని చర్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజున పశు వైద్యాధికారి డాక్టర్.పి శివప్రియ, ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఎస్ రాజేందర్ ఎల్ ఎస్ ఏ, జి నవీన్ ఓఎస్, కేపీ లక్ష్మి ఎస్ఓ, కుమార్ ఎస్ ఓ, పాల్గొని గేదెలకు గాలికుంటు వ్యాధులు రాకుండా ముందస్తు సూచనతో చర్లపల్లి గ్రామంలో 63 ఆవులు, ఎడ్లు, 71 గేదెలకు ఉచితంగా గాలి కుంట నివారణ టీకాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్లపల్లె సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి, ఉప సర్పంచ్ అల్గం తిరుపతి, వార్డ్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోతుల బెడదకు కొత్త మార్గం..చింపాంజీ వేషాల్లో తరిమివేత

## చిన్నకల్వల గ్రామంలో వినూత్న ప్రయత్నం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** చిన్నకల్వల గ్రామంలో పెరిగిపోతున్న కోతుల బెడదకు చెక్ పెట్టేందుకు చిన్నకల్వల గ్రామ పంచాయతీ వినూత్న చర్యలు చేపట్టింది. సర్పంచ్ స్రవంతి రమేష్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది చింపాంజీ వేషాలు ధరించి కోతులను గ్రామం నుంచి తరిమివేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవలి కాలంలో కోతులు ఇళ్ల పైకప్పులు, పంటలు, ఆహార పదార్థాలను నాశనం చేస్తూ గ్రామస్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ సిబ్బంది చింపాంజీ వేషాలు వేసుకుని గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ కోతులను భయపెట్టి తరిమివేస్తున్నారు. ఈ చర్యతో కోతులు గ్రామంలోకి రావడం తగ్గుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కోతుల బెడదను తగ్గించేందుకు పంచాయతీ మరిన్ని చర్యలు చేపడుతుందని సర్పంచ్ స్రవంతి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రూ.22.50.కోట్ల బడ్జెట్‌కు మున్సిపల్ పాలక వర్గం ఆమోదం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో 2026 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శుక్రవారం బడ్జెట్ ను ప్రవేశపెట్టగా రూ.22.50 కోట్ల బడ్జెట్ ను మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించింది. మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించగా, అధికారులు కౌన్సిలర్లు హాజరయ్యారు. మున్సిపల్ కార్యాలయ ఆదాయ వ్యయాలకు గాను రూ.3.03 కోట్ల చూపించగా, ఇతర గ్రాంట్స్ కు సంబంధించి రూ.19.47 కోట్లు అంచనా బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఇట్టి బడ్జెట్ ను సభ్యులందరూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుమ్మరికుంటలో రైతులకు అవగాహన

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ( ఏటీఎంఏ), జూలపల్లి మండల వ్యవసాయ శాఖ, ఎఆర్ఎస్ కునారం శాస్త్రవేత్తల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త సతీష్ చంద్ర మాట్లాడుతూ హెచ్ టి ప్రత్తి పంట సాగు లో కలిగే ప్రతికూలంశాలు, వరి కొయ్యలు కాల్చడం వలన కలిగే నష్టాలు, సేంద్రియ ఎరువులు వాడటం వల్ల కలిగే ఉపయోగాలు, భూసార పరీక్షల వలన కలిగే ప్రయోజనాలు, నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష, ఏఈఓ డి.శ్రీ వాణి, సర్పంచ్ సూర ప్రభుదాస్, ఉప సర్పంచ్ ఆవుల శ్రీనివాస్, వార్డు సబ్యులు, ఎఫ్ పి ఓ రాజయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనలో ముందుకు సాగాలి

**✺ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

యువత తమకున్న అపారమైన శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లించకుండా, చదువు మరియు సమాజ అభివృద్ధి కోసం వినియోగించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సూచించారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా జీవితం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ బారిన పడిన వారిని మార్చే ప్రయత్నం చేయాలని, విఫలమైతే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల్లో 60 నుండి 70 శాతం మంది యువకులే బాధితులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తెలియని లింకులు, ఓ.టి.పిలను ఎవరికీ వెల్లడించవద్దని ఆయన స్పష్టం చేశారు. పెద్దపల్లి డి.సి.పి బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.పి ఎం. రమేష్, ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రాజేశ్వరరావు, ఎస్.ఐలు రమేష్, అనూష, ప్రవచనకర్త ఎస్.పి. నాయక్ బంజారా, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.





# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి

**✺ శాసనసభ్యులు చింతకుంటవిజయరమణ రావు**





**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య అధ్యక్షతన జరిగిన నూతన పాలకవర్గ తొలి సర్వసభ్య సమావేశానికి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికారు. నూతన పాలకవర్గ సభ్యులందరూ శాసనసభ్యులను సత్కరించగా, ఆయన కూడా సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డులను సుందరంగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్తాన్ నజ్ నయ్యర్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కొత్త కలెక్టరేట్‌ను సుందరంగా తీర్చిదిద్దండి

**▸పనులను సత్వరమే పూర్తి చేయండి**

**▸కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**



మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేసి కొత్త కలెక్టరేట్‌ను సుందరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొత్త కలెక్టరేట్ ను సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ మ్యాపును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫినిషింగ్ పనులు మిగిలి ఉన్న పనులు సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణం ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు విద్యుత్ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రతి అంతస్తులో ఎక్కడా ఎలాంటి పనులు పెండింగ్లో ఉంచవద్దన్నారు. వాటిపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా పైపులైను పనులు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అన్ని పనులను సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు పనుల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, ఎలక్ట్రికల్ ఈఈ కమలేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళా విజేతలకు పురస్కారాల ప్రదానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**







అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలో మహిళా విజేతలను గౌరవిస్తూ పురస్కారాల ప్రధానోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రాజ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన మహిళలకు, ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు ఈ సందర్భంగా అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు స్వయం శక్తితో ఎదిగి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. మహిళల శక్తి సామర్థ్యాలు అనంతం. వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఈ ఏడాది థీమ్ ఖిగివ్ టు గైన్‌ఖికు అనుగుణంగా మహిళలకు మనం ఎంత సాయం అందిస్తే సమాజం అంత అభివృద్ధి చెందుతుంది అని ఆయన పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ, మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పార్లమెంట్ వరకు వెళ్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలు ధైర్యంగా ఉండి తోటి మహిళలకు అండగా నిలవాలని, కేవలం చదువు వల్లే కాకుండా మనసు మార్చుకోవడం ద్వారా ఆలోచనల్లో ఆధునికత రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ వేడుకలో పలువురు మహిళామణులను వారి ప్రతిభకు గాను సత్కరించారు. ఆర్థిక రంగం మెట్ల చిట్టాపూర్ కి చెందిన నాంపల్లి స్రవంతి నగల తయారీ ద్వారా 10 మందికి ఉపాధి కల్పిస్తున్నందుకు, కోరుట్లకు చెందిన అఫ్రోజ్ జ్యూట్ బ్యాగుల తయారీ కేంద్రం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తున్నందుకు అవార్డులు అందుకున్నారు. తిప్పన్నపేటకు చెందిన ఉపాధ్యాయురాలు, ప్రముఖ రచయిత్రిఎ. అనితతెలుగు సాహిత్యానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా పురస్కారం పొందారు. సంచార జాతుల అభివృద్ధి, వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేసిన కోట అనితకు సామాజిక సేవా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ్మ, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, బి.సి. వెల్ఫేర్ అధికారి సునీత, మెప్మా ఏవో శ్రీనివాస్, ఇతర అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**34 కేంద్రాల్లో 7,317 మంది విద్యార్థులు**

**నిఘా నీడలో నేటి నుంచి పరీక్షలు ప్రారంభం**

**విద్యార్థులు అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఈ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 7,317 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి కేంద్రం వద్ద సీసీ కెమెరాల నిఘాతో పాటు, ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దింపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లు మూసివేసి ఉంచాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. శనివారం నుంచి జరిగే పరీక్షలకు విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

### 144 సెక్షన్ అమలు

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు.



### ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. పరీక్షా సమయనికంటే ముందే చేరుకోవాలన్నారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం...

కమలాపూర్: ప్రభాత వార్త.కమలాపూర్

మండల పరిధిలో నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండలంలోని 21 పాఠశాలల నుండి మొత్తం 594 మంది విద్యార్థులు (349 బాలురు, 245 బాలికలు) పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కమలాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) కమలాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనిగరం లలో నిర్వహించబడుచున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కమలాపూర్ నందు 270 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) కమలాపూర్ నందు 230 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనిగరం నందు 94 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు.జి ప.ఉ.పా. (బాలురు) కమలాపూర్ నకు చీఫ్ సూపరిండెంట్ గా ఎం. శివప్రసాద్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా జి. విష్ణుమూర్తి, జి.ప.ఉ.పా. (బాలికలు) కమలాపూర్ చీఫ్ సూపరిండెంట్ గా ఎ. చంద్రకళ, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా జి. రమేష్, జి.ప.ఉ.పా.శనిగరం చీఫ్ సూపరిండెంట్ గా బి. శ్రీరామంజనేయులు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా పి. రఘుపతి వ్యవహరించనున్నారు.పరీక్షలు తేదీ: 14032026 నుండి ప్రారంభం అయ్యి తేదీ: 13042026 రోజున ముగియనున్నాయి. పరీక్షా సమయము 9:30 గంటల నుండి 12:30 వరకు ఉండును. పరీక్షా కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులు విద్యార్థులకు సరిపడా డ్యుయల్ డెస్క్ బెంచీలు, త్రాగు నీటి వసతి ఏర్పాటు చేయడం చేయడం జరిగిందని,పరీక్షా సమయములో, పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.

## కెవికెలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఏర్పాటు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో శుక్రవారం రోజున భారత ప్రధాని నరేంద్ర మోడీ చే అస్సాం లోని గువహటి వేదికగా పియం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద మూడవ సారి 22వ విడతగా జరిగే నిధుల విడుదల కార్యక్రమంను కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంటలో ప్రత్యక్షంగా ప్రసార కార్యక్రమం వీక్షి ంచే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డా ఎన్ వెంకటేశ్వర్ రావు సీనియర్ సైంటిస్టు!!హెడ్ మాట్లాడుతూ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 2019 ఫిబ్రవరిలో ఉత్తర్ ప్రదేశ్ గోరఖ్ పూర్ నుంచి మోదీ ప్రారంభించారని, కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైతులకు పంట పెట్టుబడి సాయం అందించేందుకు ఈ పథకం ద్వారా మూడు విడతల్లో 2,000 చొప్పున సంవత్సరానికి రూ. 6,000 సాయంగా అందిస్తూ నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని తెలిపారు.ఈ పథకంలో భాగం గా ఈ రోజు 22వ విడతగా 9.32 కోట్ల మంది రైతులకు రూ. 18,640 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని తెలిపారు.కరీంనగర్ అత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ చత్రు నాయక్ మాట్లాడుతూ పీఎం కిసాన్ 22వ విడత ప్రయోజనం పొందాలంటే రైతులు తమ వివరాలను అధికారిక పోర్టల్లో అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరని ముఖ్యంగా ఈకేవైసీ బ్యాంక్ ఖాతా వివరాలు, భూమి రికార్డుల సీడింగ్ పూర్తయి ఉండాలని. ప్రభుత్వం ఇప్పటికే ఫేస్ అథెంటికేషన్ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందనీ తెలిపారు. దీని ద్వారా రైతులు ఓటీపీ లేదా బయోమెట్రిక్ పరికరాలు లేకుండానే ఇంట్లో కూర్చుని ఈకేవైసీని పూర్తి చేయవవచ్చని రైతులకు వివరించారు. డా ఎల్ మహేష్ విస్తరణ విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ దేశంలోని రైతలకు పంట పెట్టుబడి సాయం అందించేందుకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ఏటా కేంద్రం అర్హులైన రైతుల ఖాతాల్లో రూ. 6 వేలు జమ చేస్తుందని దీనిని మొత్తం ఒకేసారి కాకుండా 3 విడతల్లో రూ 2 వేల చొప్పున అనగా 3 విడతల్ని ఏప్రిల్ జులై, ఆగస్ట్ నవంబర్, డిసెంబర్ మార్చి గా విభజించింది. ఇప్పుడు డిసెంబర్ మార్చికి సంబంధించి విడుదల చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు,సిబ్బంది,వ్యవసాయ విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి.....ఎంఈఓ హేమలత...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండల పరిధిలో ఈనెల 14న శనివారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయనీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ హేమలత ఒక ప్రకటనలో తెలిపారు.ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు 1092 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారనీ తెలిపారు.పరీక్షలు తేదీ: 14032026 నుండి ప్రారంభం అయ్యి తేదీ: 13042026 రోజున ముగియనున్నాయనీ పరీక్షా సమయము ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటుందని పరీక్షా కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులు విద్యార్థులకు సరిపడా డ్యుయల్ డెస్క్ బెంచీలు, త్రాగు నీటి వసతి ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్షా సమయములో, పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎంఈఓ హేమలత తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు తీసుకొని పరీక్షలు మంచిగా రాసి మెరుగైన ఫలితాలు సాధించే విధంగా చూడాలని సూచించారు. గత సంవత్సరం 96!! ఉత్తీర్ణత సాధించామని ఈ సంవత్సరం కూడా అంతకంటే ఎక్కువ పర్సెంటేజ్ సాధించి మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఇఫ్తార్ విందులో మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

రంజాన్ మాసం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గుల్జర్ మసీదులో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. సూర్యాస్తమయం



తర్వాత ముస్లింలు తమ రోజా (ఉపవాసం) విరమించే భోజనాన్ని "ఇఫ్తార్" అని పిలుస్తారు. ఇది రోజంతా ఆకలి,దప్పులతో గడిపిన తర్వాత తీసుకునే ప్రధాన ఆహారం. సాధారణంగా ఖర్జూరాలు, నీటితో ఉపవాసం మొదలుపెట్టి, కుటుంబం బంధు మిత్రులతో కలిసి ఇఫ్తార్‌ను ఆనందంగా జరుపుకుంటారని ఏ విషయంలోనైన ముస్లిం సోదర సోదరీమణులను కులమతాలకు అతీతంగా ముందుండే వ్యక్తిని నేననీ మున్సిపల్ చైర్మన్ గా మసీదు అభివృద్ధి విషయంలో ముందుంటానని తెలిపారు. రంజన్ మాసం మొత్తం రోజా ఉండే ముస్లిం సోదర,సోదరీమణులను ఆ అల్లా చల్లగా చూడాలని జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మంద రాజేష్,మసీదు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు...

వీణ వంక, ప్రభాత వార్త:

వీణ వంక మండల కేంద్రుతో మరో రెండు కేంద్రాలలో నేటి నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడుతాయని మండల విద్యాధికారి నీ ఎస్ శోభారాణి శుక్రవారం తెలిపారు.వీణ వంక ప్రభుత్వ పాట శాలలో 125 మంది,చల్లూరు ప్రభుత్వ పాఠశాల లో 107 మంది,ఘనముక్కుల ప్రభుత్వ పాఠశాలలో 84 మంది మంది హాజరవుతున్నట్లు ఆమె వివరించింది.ఇదిలా పరీక్షల నిర్వహణ నీడలో కొనసాగుతాయని తెలిపారు.

## మన్నెంపల్లి లో కుమ్మరి మొల్లమాంబ జయంతి వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు రచయిత్రి కుమ్మరి మొల్లమాంబ గారి 586వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ గారు హాజరయ్యారు ఈ గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ కుమ్మరి మొల్లమాంబ గారు సాహిత్యములో చేసినటువంటి సేవలను కొనియాడారు మొల్లమాంబ గారు 16వ శతాబ్దానికి చెందిన వారిని మరియు వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగులో 871 పద్యాలతో కేవలం ఐదు రోజులలో రచించారని తెలియజేశారు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు ఈ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రంగస్థలం నాటక కళా రంగంలో తెలుగు వెలుగు మహానంది పొందినటువంటి నాంపల్లి శంకరయ్య గారిని సంఘ సభ్యులు సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్ గారు శాలివాహన సంఘం అధ్యక్షులు దరిపెల్లి కొమురయ్య ఉపాధ్యక్షులు నాంపల్లి చంద్రమోళి ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ క్యాషియర్ దరిపెల్లి రమేష్ మరియు సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు



## పౌష్టిక ఆహారంతో పిల్లలు ఆరోగ్యం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మి ్మపూర్, వేగురుపల్లి గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో ఏ ఎల్ ఎం ఎస్ సి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ,



పడాల సత్యనారాయణ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భిణీ స్త్రీలకు పాలు, గుడ్లు, బాలామృతం అందజేశారు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భని, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచులు తెలిపారు. అనంతరం లక్ష్మి ్మపూర్ గ్రామ ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, కమిటీ కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్ శైలజ రాణి, సభ్యులుగా గుండేటి అంజలి, బండారి అఖిల, పూన్నం అంజలి, కంది మోనిక, ఎం రమాదేవి, పంచాయతీ కార్యదర్శి చావన్ లాల్, చుక్క హర్షిత, వీర్ల స్రవంతి, కన్నవేణి లక్ష్మి ్మ సభ్యులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, వార్డు సభ్యులు వీర్ల కోటేశ్వర్, పాదం సందీప్, స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి, సత్యనారాయణ రెడ్డి, హెచ్ఎం మియాపురం మధుసూదనా చారి పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలపై రైతులు మొగ్గు చూపాలి..

**ఆత్మ కమిటీ మానకొండూర్ డివిజన్ చైర్మన్ ద్యావ శ్రీనివాస్ రెడ్డి.**

మానకొండూర్, ప్రభాతవార్త :

రైతులు కాలానికి అనుగుణంగా పంట మార్పిడి చేస్తూ, ఆరుతడి పంట సాగుపై మొగ్గు చూపాలని ఆత్మ కమిటీ మానకొండూర్ డివిజన్ చైర్మన్ ద్యావ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని కొండపల్కల గ్రామంలో మండల వ్యవసాయ శాఖ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ, చర్చ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ శాస్త్రవేత్త హరికృష్ణ పాల్గొని మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి, ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ ఎరువుల వాడకం, భూగర్భ జలాలను కాపాడుకునే పంటలను సాగు చేయాల న్నారు. అగ్గి తెగులు, దోమపోటు రాకుండా నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడ లక్ష్మి ్మ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై పరిశీలన



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల,నేరెళ్ల గ్రామాలను ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక అధికారి,ఎస్ ఆర్ డి ఎస్ సెక్రటరీ శ్రీనివాస్ సందర్శించి తడి చెత్త,పొడి చెత్త నిర్వాహణ పై ఇంటింటా తిరిగి నిర్వహణ అమలు తీరు పై గ్రామస్తులతో మాట్లాడి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు తడి చెత్త,పొడి చెత్త నిర్వహణ పై పలు సూచనలు చేశారు.అనంతరం కంపోస్ట్ షెడ్ నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీ మినారాయణ,మండల పంచాయతీ అధికారి మీర్జా అఫ్జల్,ఈజీఎస్ సిబ్బంది,పంచాయతీ కార్య దర్శులు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశానికి చేరుకున్న మృతదేహం

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**మస్కట్ నుండి స్వదేశానికి చేరుకున్న రాగం ప్రశాంత్ మృతదేహనికి బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి మృత దేహానికి బీజేపీ కండువా కప్పి నివాళులు అర్పించారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం



ముస్తాబాద్ ప్రభాత వార్త:ముస్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కలిపి మొత్తం 555 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.ఇందులో బాలురు 307 బాలికలు 248 మంది విద్యార్థులు కాగా,జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో జరిగే పరీక్షలకు రెండు కేంద్రాల్లో 30 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.ఈ కేంద్రాల్లో వాటర్,విద్యుత్, ఫర్నిచర్ సర్వం సిద్ధం అయినట్లు తెలిపారు.ఇద్దరు చీటింగ్ స్కార్డ్స్,చంద్రశేఖర్,మనోహర్,ఇద్దరు డీఓలు విధులు నిర్వహిస్తారని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు.

## ముగిసిన సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండలంమూడపల్లి గ్రామంలో వారం రోజుల నుండి జరుగుతున్న సిపిఐ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం సాయంత్రం తో ముగిసింది, సిపిఎల్ సెషన్ 5 టోర్నమెంట్ లో మొదటి బహుమతి తిరుమల్ వారియర్ ద్వితీయ బహుమతి శ్రీను 11 గెలుపొందగా విజేతలకు మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ పుల్కం మోహన్ బహుమతులను ప్రధానం చేశారు, పుల్కం మోహన్ క్రీడాకారులకు షీల్డ్ ల ను సమకూర్చగా మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, టిఆర్ఎస్ నాయకులు ఈర్లపల్లి రాజు నగదు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, లింగాల మల్లయ్య, చంటి ఏసుదాస్, లాండే సత్యం, మొకేలే విజేందర్, ఆర్గనైజర్స్ పుల్కం మధు,నక్క యాకోబు, మెడికల్ సుభాష్, తిరుపతి నాయక్, వేముల వెంకటేష్, పంబ భాస్కర్, బాబు, పిట్టల మహేష్ పవన్, అరవింద్, అనిల్,పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలు, వృద్ధులకు వైద్య పరీక్షలు

**రుద్రంగి ప్రభాత వార్త :** రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భిణీ మహిళలు, వృద్ధులకువైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వంఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికిమందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వేణు మాధవ్, సంపత్, శశికళ, ఎంపీసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండినారాయణ, ఉప సర్పంచ్ అభిలాషతో పాటు ఎంఎల్‌హెచ్పీ అర్చన, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆకునూరి మురళి నివేదికను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవద్దు



**మంథని రూరల్ ప్రభాతవార్త ;**

ఆకునూరి మురళి నివేదికను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవద్దని తపస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంథని డివిజన్ ఉపాధ్యాయుల రౌండ్ టేబుల్ సమావేశం లో ఆయన పాల్గొన్నారు. బోనాల రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు రాజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సురేంధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్, దేవేందర్ రెడ్డి , శ్రీనివాస్, మంథని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొబ్బల ఉమాపతి రెడ్డి, శంకరయ్య రామగుండం మండల శాఖ అధ్యక్షుడు గోపి కృష్ణ, రమేష్, శ్రీనివాస్ తదితరులు ఈ సమావేశం లో పాల్గొని కొన్ని తీర్మాణాలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాబోయే అసెంబ్లీ సమావేశాలాల్లో చర్చించబడి ఆ సమస్యల పరిష్కారంలు చూపేట్టే విధంగా చూడాలని కోరారు.

## బోయిన్ పేట్ సమస్యలు పరిష్కరించండి

### కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి



**మంథని ప్రభాతవార్త ;** మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వాడు బోయినపేట సమస్యలను పరిష్కరించాలని మంత్రి శ్రీధర్ బాబుకు 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేన శ్రీలత క్రాంతి వినతి పత్రం అందించారు.శుక్రవారం మంథని మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె బోయిన్ పేట్ లోని పలు సమస్యల మీద వినతి పత్రం అందజేసారు. బోయిని పేటలోని కల్లు మండువా నుండి బొక్కల వాగు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో కలసి 20 ఫీట్ల సీసీ రోడ్డు నిర్మాణం, వార్డులో మిగిలి ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం బోయిన్ పేట్ కు 3 మంచి నీటి బోర్లు బోయిన్ పేట్ లో నిరుపేదలు ఎక్కువ ఉండడం వల్ల ఇందిరమ్మ ఇల్లులు అధికంగా మంజూర్ చేయాలనీ కోరారు.వీటికి సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా పరిస్కారిస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

## గ్యాస్ ధర రూ.3000

### వంటింట్లో పేలిన ఇరాన్ క్షి పణి

### మూత పడుతున్న హోటల్స్ ఫుడ్ వ్యాపారాలు

**మంథని ప్రభాతవార్త:**

పశ్చిమ ఆసియా లో జరుగుతున్న అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం మూలంగా వాళ్ల పేల్చే క్షి పణులు మన వంటింట్లో పేలుతున్నాయి. ఈ యుద్ధం మూలంగా ఒక్కసారిగా గ్యాస్ కొరత ఏర్పడడంతో వ్యాపారస్తులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ సిలిండర్ కొరతతో మంథని ప్రాంతంలో బ్లాక్ మార్కెట్ కు సిలిండర్లు తరలి పోతున్నాయి. దీనితో మంథని ప్రాంతంలో ఊహించని విధంగా సిలిండర్ కు రూ. 3000వరకు బ్లాక్ లో ధర పలుకుతుంది. కొంత మంది గ్యాస్ సిలిండర్ లను ప్రజల అవసరాలని ఆసరాగా చేసుకుని ఒక్కో సిలెండర్ రూ. 2500 నుండి రూ. 3000వరకు విక్రయిస్తూ జేబులు నింపు కుంటున్నారు. పట్టణంలోని పలు హోటల్స్, టీ స్టాల్స్ సిలిండర్లు అందుబాటులో లేక మూతపడ్డాయి. అదేవిధంగా గ్యాస్ వినియోగదారులకు ఆన్లైన్ లో గ్యాస్ బుకింగ్ కాకపోవటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినియోగదారులు తమకు ఆన్లైన్లో సిలిండర్లు బుక్ కావడం లేదని గ్యాస్ ఆఫీస్ లో వద్ద వచ్చి ఆందోళన చెందుతున్నారు. డొమెస్టిక్ సిలిండర్లు కమర్షియల్ కు వాడడానికి ఉపయోగిస్తూ బ్లాక్ మార్కెటింగ్ చేసేవారు సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కమర్షియల్ సిలిండర్ స్థానంలో డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న వ్యాపారుల పైన అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్యాస్ బుకింగ్ చేయాలంటే 45 రోజులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడటంతో వినియోగ దారులు ఆందోళనలకు గురవుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరి చేరవు

### సర్పంచ్ దివ్య

**రామగిరి ప్రభాతవార్త**



పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరి చేరవని నాగ పెల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్యసుధాకర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామగిరి మండలం నాగపల్లి గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య మాట్లాడుతూ ప్రజలు ఇంటి ఆవరణంలో దోమలు వృద్ధి చెందకుండా నీటి తొట్టీలు, కూలర్లను శుభ్రం చేయాలని, పనికిరాని వస్తువులు, చెత్తాచెదారం, కొబ్బరి బోండాలను బయట పడవేయకుండా చెత్త బుట్టల వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని సూచించారు. గ్రామ ప్రజలంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా సహకరించాలని దీంతో ఆరోగ్యంగా ఉంటామని సూచించారు.

## ఈ నెల 16న క్రీడా పాఠశాలకు ఎంపిక పోటీలు

### ఎంఈఓ కొమురయ్య

**రామగిరి ప్రభాతవార్త**



రామగిరి మండలంలోని నాగ పల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 16న తేదీన క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఏ. కొమురయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలంలోని ప్రభుత్వ ఆమోదిత , ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు 4వ తరగతిలో క్రీడా పాఠశాలలో చేరేందుకు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని, క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులు 3 వ తరగతి పూర్తి చేస్తూ, విద్యార్థులు తేదీ:192017 నుండి 3182018 మధ్యలో జన్మించి ఉండాలని హాజరయ్యే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్ ,ఆధార్ కార్డ్, 10 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రము, లంచ్ బాక్స్ తో పాటు ఆన్లైన్ దరఖాస్తు ఫారం తీసుకొనిహాజరుకావాలని ఆయన సూచించారు.ఇందులో30మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్,స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్స్ పరుగు, 6..10 మీటర్ల పరుగు, మెడిసినల్ బాల్ త్రో,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ ,ఎత్తు, బరువు నిర్వహించబడునని ఆయన పేర్కొన్నారు.

## వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ వాసు



మంథని ప్రాంతంలోని ఇండియన్ గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వినియోగదారులకు సరిపడా సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంథని సాయి కిషన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ ఎల్లంకి వాసు తెలిపారు. వినియోగదారులు 45 రోజులకు గ్యాస్ బుకింగ్ ఉంటుంది కాబట్టి వారు అనుకూలంగా సిలిండర్ ను ఉపయోగించు కోవాలని సూచించారు. డి ఏ సి, కేవైసీ ఉన్నవారికి సిలిండర్లు డెలివరీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వినియోగదారులు డబ్బుల ఆశకు హోటళ్లకు డొమెస్టిక్ సిలిండర్లను విక్రయించుకుంటే వారే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.



# తప్పిపోయిన బాలుడిని తల్లికి అప్పగించిన జగిత్యాల పట్టణ పోలీసులు



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.** జగిత్యాల పట్టణ పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి, తప్పిపోయిన ఒక ఎనిమిదేళ్ల బాలుడిని సురక్షి తంగా తన తల్లి చెంతకు చేర్చారు. శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ వెల్లడించారు. జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంగణంలో పికెట్ డ్యూటీ నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గంగారం, అక్కడ ఒంటరిగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక బాలుడిని గమనించారు. ఆ బాలుడిని పిలిచి వివరాలు ఆరా తీయగా, తన పేరు వాణి గణేష్ (8), తండ్రి పేరు వాణి సురేష్ అని తెలిపాడు. తమ స్వగ్రామం ఆదిలాబాద్ జిల్లా బేల అని, ప్రస్తుతం కోరుట్లలో తన తల్లి వద్ద ఉంటున్నానని ఆ బాలుడు వివరించాడు. బాలుడు తన తల్లిదండ్రుల నుండి తప్పిపోయినట్లు గుర్తించిన హెడ్ కానిస్టేబుల్ వెంటనే అతడిని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్‌కు అప్పగించారు. ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ వెంటనే కోరుట్ల పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి బాలుడి వివరాలను వారి కుటుంబ సభ్యులకు చేరవేశారు. సమాచారం అందుకున్న బాలుడి తల్లి వాణి ముక్తతాయి జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసులు ఆమె సమర్పించిన ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, బాలుడిని ఆమెకు అప్పగించారు. విధుల పట్ల అంకితభావంతో వ్యవహరించి, బాలుడిని రక్షి ంచి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చిన హెడ్ కానిస్టేబుల్ గంగారంను ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ ప్రత్యేకంగా అభినందించారు. తమ బిడ్డను క్షేమంగా అప్పగించినందుకు బాలుడి తల్లి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్ర ఉప కారాగారం ఖైదీలకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఖైదీలు అందరికీ ఉచితంగా హెచ్ఐవి, హెపటైటిస్, బి,పి, రక్త పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత ఉచితంగా మందులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల పాథాలజిస్ట్ డాక్టర్ కె ప్రవీణ్, వైద్య అధికారులు సంతోశ్, సుమలత, ఐ సి టి సి సిబ్బంది ఉన్నారు.

# కోనాపూర్ బ్రిడ్జ్ త్వరగా పూర్తి చేయాలనీ గ్రామస్తులు ధర్నా

ఎమ్మెల్యే సంజయ్ హామీ తో ఆందోళన విరమణ





సారంగాపూర్ ప్రభాత వార్త :

సారంగాపూర్ మండలం లో ని పెంబట్ల కొనాపూర్ బ్రిడ్జ వద్ద పనులు త్వరగా పూర్తి చేయాలని బ్రిడ్జ్ వద్ద శుక్రవారం గ్రామస్థులు ఆందోళన చేపట్టగా పలు ప్రభుత్వ కార్యక్రమాల నిమిత్తం అటుగా వెళ్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆందోళన చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడి బ్రిడ్జి దగ్గర అప్రోచ్ రోడ్డు త్వరిత గతిన పూర్తి కి కృషి చేస్తానని, సంబంధిత ఈఈ తో , కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి త్వరిత గతిన పూర్తి చేయాలని, రాయికల్ మండల రామాజీ పెట్, మహిత పూర్ బ్రిడ్జి వద్ద కూడా సమస్య ఉందని పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజలకు , రవాణా దారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి లేఖ రాసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;** రాబోయే గోదావరి పుష్కరాలు–2027ను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతాల్లో ఉన్న ఘాట్‌ల వద్ద సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు !! భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల్లో గోదావరి తీరం వెంట ఉన్న ఘాట్‌లకు కోట్లాది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా కందకుర్తి, పోచంపాడ్, తడపాకల్, వాల్గొండ వంటి ప్రధాన ఘాట్‌ల వద్ద భారీగా భక్తుల రద్దీ ఉండనున్నందున ఈ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఘాట్‌ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య సదుపాయాలు, పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక సేవలు, విద్యుత్ సరఫరా, హైమాస్ట్ లైట్లు, ఆర్ టి పి ప్రత్యేక బస్సులు మరియు పార్కింగ్ ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. పుష్కరాల సమయంలో కోట్లాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై విజ్ఞాన యాత్ర శిక్షణ కార్యక్రమం

రాయికల్ ప్రభాతవార్త:



ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల గ్రామాల నుండి 150 మంది ఆయిల్ పామ్ రైతులను రైతు విజ్ఞాన యాత్ర మరియు రైతు శిక్షణా కార్యక్రమం నిమిత్తం సిద్దిపేట జిల్లాలోని అక్కనపల్లి గ్రామంలోని ఆయిల్ పామ్ తోటలను , నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ని సందర్శించడానికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. జిల్లాలో 202223 సంవత్సరంలో నాటిన తోటల నుండి ఈ మే, జూన్ నెల నుండి కోత ప్రారంభమవుతుంది కావున అట్టి రైతులను సిద్దిపేటలోని తోటలలో కోత విధానం, ఫ్యాక్టరీ సందర్శించడం జరుగుతుంది. సిద్ధిపేట జిల్లా అక్కెనపల్లి గ్రామంలోని రైతుల కోత దశలో ఉన్న ఆయిల్ పామ్ తోటలను పరిశీలించడం జరిగింది. అక్కడి రైతులు మాట్లాడుతూ కోత ప్రారంభమైనప్పటి నుండి ఈ 2 సంవత్సరాలలో 31 సార్లు గెలల కోత చేయడం జరిగిందని, మిగతా పంటలతో పోలిస్తే కోతుల బెడద, అకాల వర్షాల వల్ల నష్టం లేకుండా ఈ పంట లాభదాయకంగా ఉందని తెలిపారు. రైతులు ఎలాంటి దశలో గెలల కోత చేపట్టాలో స్వయంగా పరిశీలించడం జరిగింది. అనంతరం నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ఫెడ్ ఫ్యాక్టరీ ని సందర్శించడం జరిగింది. అక్కడి అధికారులు ఫ్యాక్టరీ లో ఆయిల్ తయారుచేసే విధానం రైతులకు వివరించడం జరిగింది. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రైతులకు అన్ని పంటల కంటే ఆయిల్ పామ్ లాభందయకంగా ఉంటుందని, పంట ప్రాముఖ్యత వివరించారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటల పరిశీలన , ఫ్యాక్టరీని సందర్శించి వారి యొక్క సందేహాలను పంచుకొని సూచనలను జాగ్రత్తగా విని అధికారులు చెప్పిన సూచనలకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజ్ఞాన యాత్రలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీమతి లత, సాంకేతిక ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్, ఉద్యాన అధికారులు శ్రీమతి స్వాతి, శ్రీమతి అర్చన, శ్రీనివాస్ రెడ్డి, ఉద్యాన విస్తరణ అధికారులు రాజేష్, అన్వేష్, అనిల్, అనిల్, వంశీ, శ్రీలత, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి అన్ని మండలాల నుండి 150 మంది రైతులు పాల్గొన్నారు.

# సిద్దిపేటకు సందర్శనకు వెళుతున్న ఆయిల్ ఫామ్ రైతులు

జెండా ఊపి బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు సిద్దిపేట జిల్లా నరిమెట్టలో ఆయిల్ ఫేడ్ ఫ్యాక్టరీ సందర్శన, శిక్షణ మరియు మార్కెటింగ్ అవగాహన కార్యక్రమానికి వెళుతున్న బస్సు ను జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మారుతున్న నూతన సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయ సాగు చేయాలి. రైతులు వ్యవసాయ సాగు లో ఆదాయం అర్జించాలంటే మార్కెట్ పరిస్థితులు అర్థం చేసుకొని డిమాండ్ ఉన్న పంటల వైపు మొగ్గు చూపాలి .నేడు దేశంలో అత్యధిక డిమాండ్ ఉన్న పంట ఆయిల్ ఫామ్ సాగు. ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు సైతం సాగు చేపట్టి రైతులు ఆదాయం పొందవచ్చు అన్నారు. జిల్లా రైతులు ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి లత ,సాంకేతిక ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్ ,హార్టికల్చర్ అధికారి స్వాతి, జిల్లా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయి

జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

అక్రమ నిల్వలు, తరలింపుపై పీడీ యాక్ట్ కింద చర్యలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హైదరాబాద్ పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో అదనపు కలెక్టర్ , జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అధ్యక్షతన గ్యాస్ ఏజెన్సీ యజమానులు, సేల్స్ ఆఫీసర్లు, తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్ల కొరత లేదని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో గ్యాస్ బుకింగ్ చేసి!!న25 రోజుల్లో, గ్రామీణ ప్రాంతాల్లో!!45 రోజుల్లో!!సిలిండర్లను తప్పనిసరిగా డెలివరీ చేయాలని స్పష్టం చేశారు.

# క్షేత్రస్థాయిలో బిజెపిని మరింత బలోపేతం చేస్తాం

సీనియర్ నేత పర్శ సమ్మయ్యయాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని బిజెపి సీనియర్ నేత పర్శ సమ్మయ్యయాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో సాధించిన ఘన విజయం తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడానికి బలమైన సంకేతమని పేర్కొన్నారు. ఈ ఉత్సాహంతోనే ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింతగా విస్తరిస్తామని తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ విజయాన్ని పురస్కరించుకుని కేంద్రమంత్రి బండి సంజయ్ శనివారం చేపట్టనున్న అంజన్న ఆశీర్వాద కొండగట్టు యాత్రకు వేలాదిగా తరలిరావాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు రెవెల్లి సందీప్, భూతగడ్డ రాజకుమార్, పయ్యావుల శ్రీనివాస్, రాకేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సర పరీక్షలు ప్రశాంతం

కెమిస్ట్రీ 2, కామర్స్ 2 పరీక్షలకు 97 శాతం హాజరు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర పరీక్షలు పన్నెండవ రోజు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విడుదల చేసిన ప్రకటనలో వివరాలను వెల్లడించారు. కెమిస్ట్రీ 2, కామర్స్ 2, భాషా పరీక్షలకు సంబంధించి మొత్తం 4253 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 4166 మంది పరీక్షకు హాజరయ్యారని వివరించారు. పరీక్షకు 87 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, మొత్తం 97 శాతం హాజరు నమోదైందని ఆమె పేర్కొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు ప్రశంస పత్రాల అందజేత

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు సంబంధించి 130 మంది గ్రామ వార్డు సభ్యులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐదు రోజుల శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా 130 మంది వార్డు సభ్యులకు శాలువాతో ఘనంగా సన్మానించి,ప్రశంస పత్రాలను అందించారు.ఈ శిక్షణలో గ్రామీణ అభివృద్ధి ప్రణాళికలు,గ్రామ వార్డు సభ్యుల విధులు బాధ్యతలు,గ్రామపంచాయతీ ప్రణాళికలు,జిపిడిపీ నిధులు సద్వినియోగం,చట్టాలు ఆవశ్యకత,పంచాయతీరాజ్ చట్టాలు ఆవశ్యకత,గ్రామ సుపరిపాలన,గ్రామసభల ఏర్పాటు,నిధుల వినియోగం,గ్రామపంచాయతీ ఆదాయ వనరులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మజ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులు గ్రామాలకు మరిన్ని సేవలను అందించాలని,చట్టాలకు లోబడి గ్రామసభలు నిర్వహించి,ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, ఎంపీ శేషయ్య సూరి,శిక్షకులు ఎడిపెల్లి సంతోష్,సింగిరెడ్డి మోహన్,తాళ్ల కిరణ్,అంజద్ పాషా,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,గ్రామాల ఉపసర్పంచులు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి పని తీరుపై డిఎల్పిఓ కు ఫిర్యాదు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి పనితీరుపై పలువురు వార్డు సభ్యులు డిఎల్పిఒ వీరభద్రయ్యకు ఫిర్యాదు చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డీఎల్పిఒ శుక్రవారం మండల కేంద్రానికి రాగా కార్యదర్శి పనితీరుపై డిఎల్పిఒ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని పలు వార్డులలో నీటి సమస్య ఉండి చర్యలు తీసుకోవాలని తెలిపిన పనుల పురోగతిలో ముందుకు వెళ్లడం లేదని సభ్యులు డిఎల్పి ఓ సమక్షంలో వాపోయారు. పంచాయతీ పరిపాలన ప్రతి విషయంలో సర్పంచ్ భర్త కలగజేసుకోవడం పై సభ్యులు డిఎల్పిఒ సమక్షంలో ఆక్షేపించారు.

## వివో భవనాలకు భూమి పూజ

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో మహిళా స్వశక్తి సమాఖ్య నూతన భవనాలకు మండల కాంగ్రెస నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ గ్రామంలోని ప్రియదర్శిని,శ్రీ చైతన్య,ఉజ్వల మహిళా గ్రూప్ లకు ఒక్కొక్క సంఘానికి భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. మహిళ సంఘాల తరఫున ప్రజా పాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,సర్పంచ్ సాగర్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు హారికా రెడ్డి,జిల్లా యూత్ నాయకులు మునిగేల రాజు,ఉప సర్పంచ్ సందీప్,పాలక వర్గ సభ్యులు,సిఏ లు,మహిళా సంఘాల సభ్యులు,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీరు విడుదలకు ఎస్సీ ఈఈకి వినతి పత్రం అందజేత



**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

మోహిన్ కుంట గ్రామానికి కందుల చెరువు నుండి రాజక్క పేట కొత్త చెరువు ద్వారా మోహిన్ కుంటకు మల్లన్న సాగర్ నీటిని విడుదల చేయాలని బిఆర్ ఎస్ పార్టీ మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు,గ్రామ రైతుల ఆధ్వర్యములో సిద్దిపేట ఈఈ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ బిల్లం మురళీ,కల్వకుంట్ల శ్రీనివాస్ రావు,పల్లటి మల్లేష్,వేణు గోపాల్ రావు,దుబ్బాక బాబు,రాజం రాజేశం యాదవ్,శ్రీనివాస్,అశోక్,కరెట్ల రమేష్ రెడ్డి,పల్లాటి రాజు, శేఖర్ సుక్రోద్దిన్,గువ్వల రవి,మల్లేశం,బండారి బాలయ్య,రాజు,శీలం నర్సింలు,మోతే కిషన్,దేవయ్య,నాగరాజు,సురేష్,పుట్ట శ్రీకాంత్,మల్లయ్య, బాలయ్య, భూమయ్య,అంజి,మల్లయ్య,జెగ్గ రాజయ్య,బొల్లవేనీ సత్తయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తలుపులపై పరీక్షల సమయసారిణి

విద్యార్థుల విజయానికి మార్గనిర్దేశిని

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



పదవ తరగతి పరీక్షలు శనివారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. పరీక్షల మధ్య మూడు నుండి నాలుగు రోజుల విడిది ఉండటంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పరీక్ష తేదీలను స్పష్టంగా గుర్తుంచుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పదవ తరగతి పరీక్షల టైం టేబుల్ స్టిక్కర్ల రూపంలో ముద్రించి, ఉపాధ్యాయులు స్వయంగా విద్యార్థుల ఇండ్లకు వెళ్లి ఆ స్టిక్కర్లను వారి ఇంటి తలుపులపై అతికించి పరీక్షల తేదీలపై ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పరీక్షల మధ్య ఉన్న గ్యాప్ రోజుల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణ ప్రణాళిక వివరాలతో కూడిన కరపత్రాలను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, ఉపాధ్యాయులు మారేపల్లి రాజు, శనిగరం నారాయణ లతోపాటు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయుల వినూత్న ప్రయత్నాన్ని తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.

## రైతులకు సబ్సిడీ పరికరాలు పంపిణీ

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త**

తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ పై గడ్డి కట్టలు కట్టే మిషన్లు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ళ నరసింగం గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ,వ్యవసాయ అధికారి సంజీవ్,డైరెక్టర్ లు శ్రీనివాస్ రెడ్డి,కలేపల్లి తిరుపతిరెడ్డి,ఆరెపల్లి బాలు,పొన్నాల పరశురాములు,మండేపల్లి సర్పంచ్ గాధగోని సాగర్, నాయకులు మునిగేలా రాజు,మిరాల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

సర్పంచ్ తొగరు శ్రీనివాస్



**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయితీ పాలక వర్గం స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీదుల్లో సంచరిస్తు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిపించారు.ఇంటి అవసరాలకు వాడిన నీటిని ఇంకుడు గుంతలోకి మాత్రమే పంపాలని రోడ్ల మీదకు వొదలద్దు అని,ప్లాస్టిక్ వస్తువులలో నిలువ ఉన్న నీరు అలాగే పాత కుండలలో,గోలాలలో ఉన్న నీరునిలువ ఉంచినట్లయితే దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలా పాలు అవుతారని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనుకయ్య,కార్యదర్శి తీగల సతీష్,వార్డు సభ్యులు నల్లాల లావణ్య,రంగు చంద్రకళ,తీగల అశోక్,పెసరు లచ్చయ్య,భైర మల్లమ్మ,షాహీన్,కళ్లెపెల్లి పోచాలు,కళ్లెపెల్లి స్వామి,కళ్లెపెల్లి మహేందర్,అంగన్వాడీలు,సిఏ లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘానికి సౌకర్యం.. కమ్యూనిటీ హాల్ పనులకు సిద్ధం..

బిల్డింగ్ అంచనాల పై అధికారులతో చర్చ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ ఆధ్వర్యంలో యాదవ సంఘం కుల పెద్దలు, సంబంధిత ఏఈ రాజ్ కుమార్ తో సమావేశం నిర్వహించారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన బిల్డింగ్ అంచనాలు, నిర్మాణ విధానం, స్థల పరిశీలన తదితర అంశాలపై చర్చించారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి యాదవ సంఘానికి ఉపయోగపడే విధంగా హాల్‌ను పూర్తి చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారంతో యాదవ సంఘానికి కమ్యూనిటీ హాల్ మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు. ఈ హాల్ ద్వారా యాదవ సంఘానికి చెందిన ప్రజలు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సృజనాత్మక కార్యశాలలో ప్రశంస పత్రాలు అందజేత

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



తెలంగాణ సరస్వత పరిషత్ ఆధ్వర్యములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోత్గల్ లో 50 మంది విద్యార్థులకు సృజనాత్మక కార్యశాల నిర్వహించారు. పరిషత్ ప్రతినిధి గరిపెల్లి అశోక్ కవిత రచనల మెలకువలు విద్యార్థులకు నేర్పారు.విద్యార్థుల కవితలతో త్వరలో నూతన పుస్తకాన్ని ఆవిష్కరిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి అన్నారు. విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే వాచ్ లు,హాల్ టికెట్ లను తన్నీరు నరసింగరావు అందజేశారు.ఈ కార్యక్రమములో పాఠశాల రిటైర్డు హెచ్ఎం రాధాకిషన్ రావు,పరిషత్ సమన్వయకర్త రమేష్,రాజిరెడ్డి,కృష్ణమాచారి, అలియొద్దీన్ ,రమేష్,కైలాసం,శ్యామ్ సుందర్,రెస్మా,సుల్తానా,గ్రామ ఉప సర్పంచ్ కోల కృష్ణ, వార్డు సభ్యుడు జంగా రాజు,తోట ధర్మేందర్, మహిపాల్, వెంకటేష్,ప్రసాద్,శేఖర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.